సంపుటి: 1 | సంచిక: 274 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in బుధవారం, 03 మే 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

తడిసిన ధ్యాన్యానికి మద్దతు ధరపై ఆందోళన వద్దు

- పంటనష్టంపై సీఎం ఆరా
- నివేదిక తెప్పించాలని సిఎస్‌కు ఆదేశం
- కల్లుగీతకార్మికులకు జీవితబీమా
- ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 5లక్షల పరిహారం
- విధివిధానాలు ఖరారు చేయాలని ఆదేశాలు
- అకాల వర్షాలపై మంత్రులతో సమీక్షించిన సిఎం కెసిఆర్

హైదరాబాద్,మే2(యదార్థవాది): అకాల వర్షాలవల్ల పంటలు దెబ్బతినటంపై సీఎం కెసిఆర్ ఆరా తీశారు. ఈ నేపథ్యంలో ఏయే ప్రాంతాల్లో ఎంత మేరకు పంటలు దెబ్బతిన్నాయో అంచనా వేసేందుకు వర్షాలు మేఘ్యాంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారికి ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి అయా జిల్లాల్లో దెబ్బతిన్న పంటలకు సంబంధించిన నివేదికలు తెప్పించాలని సూచించారు. వ్యవసాయశాఖ కార్యాచరణపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమీక్షించారు. ధాన్యం సేకరణ, అకాల వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, అధికారులతో చర్చించారు. మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు వద్దా రాజేశ్వర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగంపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి పరిస్థితులను తెలుసుకున్నారు. వర్షాకాలం సాగుకోసం వ్యవసాయశాఖ కార్యాచరణపై కేసీఆర్ చర్చించారు. ధాన్యం సేకరణ, అకాల వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, అధికారులతో చర్చించారు. పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకుంటామని ఈ సమావేశంలో నిర్ణయించారు. తెలంగాణలో అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఫలితంగా పలు జిల్లాల్లో పంట నష్టం వాటిల్లింది. ధాన్యం తడిసిపోవటంతో రైతులు

ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత తొమ్మిది రోజులుగా రాష్ట్రంలో భిన్న వాతావరణం నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలతో పంట నష్టం

మిగతా 2లో..

2లో..

నిరాడంబరత చాటుకున్న వెంకయ్య

పాక హోటల్లో ఇడ్లీ తిన్న మాజీ ఉపరాష్ట్రపతి

ఉగ్రవాదులను అక్కున చేర్చుకున్న కాంగ్రెస్

ఉగ్రవాదులను నడ్డి విరిచిన ఘనత బిజెపిదే

కర్నాటక ప్రచారంలో ప్రధాని మోడీ విసుర్లు

2లో..

ఆండగా ఉంటాం

రైతులకు మంత్రి కెటిఆర్ హామీ

- నష్టపోయిన పంటలను పరిశీలించిన కెటిఆర్
- ఎకరాకు పదివేల పరిహారం చెల్లిస్తామని వెల్లడి
- కర్నాటక ఎన్నికల హామీలపై మండిపడ్డ కెటిఆర్

2లో..

ప్రయాణికుల భద్రతకు అభయ యాప్

- కొత్తగా రూపొందించిన జిలా ఎస్పీ అభిల్
- అభినందిస్తూ.. ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్

సిరిసిల్ల,మే2(యదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రయాణికుల భద్రత కోసం ఆ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఏర్పాటు చేశారు. జిల్లా ప్రజల సంక్షేమ ప్రయాణం కోసం ప్రత్యేకంగా 'అభయ' యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. ప్లే బాక్స్ స్టోర్ అనే ఆన్‌లైన్‌లో ఉండే ఈ 'అభయ' యాప్ ప్రయాణికుల రక్షణలో కీలక పాత్ర

మిగతా 2లో..

చంద్రబాబు తిరుపతి పర్యటన వాయిదా

రేపటి నుంచి తిరిగి ప్రారంభించనున్న యాత్ర

అమరావతి,మే2(యదార్థవాది): టీడీపీ అధినేత, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు తిరుపతి పర్యటన వాయిదా పడింది. ఈనెల 2, 3, 4 తేదీల్లో జరగాల్సిన బాబు పర్యటన రెండు రోజుల పాటు వాయిదా పడింది. వర్షాల కారణంగా తిరుపతి జిల్లాలో బాబు తన

మిగతా 2లో..

2 లో..

బజరంగ్‌దళ్‌ను నిషేధిస్తాం

- ఉచిత విద్యుత్, ఉచిత రవాణా, నిరుద్యోగ భృతి
- కర్నాటక కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

గుజరాత్ హైకోర్టులో రాహుల్‌కు దక్కని ఊరట

శిక్షపై స్టే విధింపునకు నో చెప్పిన హైకోర్టు

అహ్మదాబాద్,మే2(యదార్థవాది): పరువు నష్టం కేసులో గుజరాత్ హైకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట లభించలేదు. అయన జైలు శిక్షపై మధ్యంతర స్టే విధించేందుకు కోర్టు నిరాకరించింది. అంగీ బాన్ 4 తర్వాతే అయన పిటిషన్‌పై తదుపరులు ఇస్తామని చెప్పింది. దీంతో పరువునష్టం కేసులో హైకోర్టు అర్డర్ వచ్చే వరకు ఎన శిక్షపై స్టే విధింపు కోసం రాహుల్ గాంధీ చేసిన ప్రయత్నం ఫలించలేదు. "దొంగందందరికీ మోడీ అనే ఇంటిపేరే ఎందుకు ఉంటుందో?" అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాట కలోని కోలార్‌లో రాహుల్ గాంధీ కామెంట్ చేశారు. దీనిపై గుజరాత్ బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోడీ సూరత్ కోర్టులో పరువునష్టం దావా వేయడంతో కేసు విచారణ ప్రారంభమైంది. దీనిపై ఏడాదిన్నర క్రితమే సూరత్ కోర్టు రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించింది. దీనిపై కోర్టులో సవాల్ చేసేందుకు వీలుగా 30 రోజుల గడువు ఇచ్చింది. అప్పటి వరకు బెయిల్ మంజూరు చేసింది. ఆ తర్వాత రాహుల్ పై ఎంపీగా అనర్హత వేటు వేస్తూ లోక్‌సభ సచివాలయం నిర్ణయం తీసుకుంది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం పార్లమెంటు సభ్యులు లేదా శాసన సభలో దోషిగా తేలి, రెండేళ్ల శిక్ష పడితే అనర్హతకు గురవుతారని గుర్తు చేసింది. అనంతరం రాహుల్ గాంధీ సూరత్ సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. రెండేళ్ల జైలు శిక్షను నిలుపుదల చేయాలని తనను దోషిగా తేలుస్తూ ఇచ్చిన తీర్పును సైతం నిలిపివేయాలంటూ రాహుల్ రెండు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ఏప్రిల్ 3న వాదనలు చేపట్టిన కోర్టు బెయిల్ మంజూరు చేసింది. తదుపరి విచారణలో భాగంగా ఏప్రిల్ 13న ఇరు పక్షాల వాదనలు విని 20న తీర్పు వెలువరించింది. దీనిపై రాహుల్ గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు.

10 నుంచి తెలంగాణలో ఎంసెట్ పరీక్షలు

- పక్కాగా ఏర్పాట్లు చేస్తున్న ఉన్నత విద్యామండలి
- ఆలస్యం కాకుండా చూసుకోవాలన్న ఛైర్మన్ లింబాద్రి

2లో..

నేడు విజయనగరంలో సిఎం జగన్ పర్యటన

- భోగాపురం విమానాశ్రయానికి శంకుస్థాపన
- త్వరగా పూర్తి చేయాలన్న దే లక్ష్యమన్న మంత్రి
- ఎన్నిసార్లు శంకుస్థాపన చేస్తారంటూ

2లో..

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుబీమా అమలు చేస్తున్న తరహాలో గీత కార్మికులకు సైతం 'గీత కార్మికుల బీమా'ను అమలు చేయాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. కల్లు గీసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో మృతుడి కుటుంబానికి రూ.5లక్షల బీమా సాయాన్ని నేరుగా ఖాతాలో జమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సీఎం కేసీఆర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలను రూపొందించాలని, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును సీఎం ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కల్లుగీత సందర్భంగా ప్రమాదవశాత్తు జారిపడి ప్రాణాలు కోల్పోతున్న దురదృష్ట సంఘటనలు జరుగుతుంటాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి ఊహించని దురదృష్టకర సందర్భాల్లో మరణించిన కల్లుగీత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. ఇప్పటికే ఎక్స్ గ్రేషియా అందిస్తున్నా బాధితులకు అందడంలో ఆలస్యమవుతున్నదన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రైతన్నల కుటుంబాల కోసం అమలు చేస్తున్న రైతుబీమా తరహాలోనే, కల్లుగీతను వృత్తిగా కొనసాగిస్తున్న గౌడన్నల కుటుంబాలకు వారం రోజుల్లోనే బీమా నగదు అందేలా ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం అన్నారు. ఇందుకు సంబంధించి చర్యలు చేపట్టాలని మంత్రులకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సీఎం ఆదేశాలు జారీ చేశారు.

ఉగ్రవాదులను అక్కున చేర్చుకున్న కాంగ్రెస్

న్యూఢిల్లీ,మే2(యదార్థవాది): కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మరోసారి కాంగ్రెస్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విరుచుకుపడ్డారు. ఉగ్రవాదం, ఉగ్రవాదులను బుజ్జగించిన చరిత్ర ఆ పార్టీదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీలా కాకుండా తమ పార్టీ ఉగ్రవాదం, బుజ్జగింపు రాజకీయల నడ్డి విరిచిందని చెప్పారు. చిత్రదుర్గలో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో 2008 బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్‌ను మోదీ ప్రస్తావించారు. ఢల్లీ జామియా నగర్‌లోని అద్దె ఇంట్లో ఉన్న ఇద్దరు టెర్రరిస్టులను పోలీసు టీమ్ మట్టుబెట్టిందని, అప్పుడు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్న సోనియా ఉగ్రవాదుల కాల్చివేత వార్త వినగానే కళ్ల నీళ్లు పెట్టుకున్నారని అన్నారు. సర్జికల్ దాడులు, వాయిదాడులు జరిగినప్పుడు మాత్రం దేశ బలగాల సామర్థ్యాన్ని కాంగ్రెస్ ప్రశ్నించిందని అన్నారు. టెర్రరిస్‌ను ఏవిధంగా కాంగ్రెస్ ప్రమోట్ చేసిందో కర్ణాటకలో మీరు చూశారు. ఉగ్రవాదుల దయాదాక్షిణ్యాలపై రాష్ట్రాన్ని వదిలేసింది. బీజేపీ ఇందుకు భిన్నంగా బుజ్జగింపు రాజకీయాల నడ్డి విరిచిందని మోదీ అన్నారు. కర్ణాటక ప్రజలు ఇటు కాంగ్రెస్ పట్ల, అటు జేడీఎస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, తాము రెండూ వేర్వేరు పార్టీలని చెబుతున్నా వారి హృదయం ఒక్కటేనని అన్నారు. రెండూ కుటుంబపాలనా పార్టీలేనని, అవినీతిని ప్రోత్సహించాయని, సమాజాన్ని విడగొట్టే విభజన రాజకీయాలకు పాల్పడుతుంటాయని, కర్ణాటక అభివృద్ధి అనేది ఆ రెండు పార్టీల ప్రాధాన్యతా క్రమంలో లేనేలేదని అన్నారు. కర్ణాటకను దేశ అభివృద్ధికి దోహదం చేసే 'గ్రోత్ ఇంజన్'గా తాము మారుస్తామని, ఇది సాధించాలంటే కర్ణాటకలో బీజేపీ మళ్లీ అధికారంలోకి రావాలని అన్నారు. దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా కర్ణాటకను తీర్చిదిద్దే విజన్ డాక్యుమెంట్‌ను తాము ప్రకటించినట్టు చెప్పారు. అధునాతన వసతుల కల్పన, మహిళా సాధికారతకు తాము పెద్దపీట వేశామని తెలిపారు. ఎన్నికల ర్యాలీలో కర్ణాటక సాంప్రదాయ డబ్బు వాద్యాన్ని మోదీ మోగిస్తూ సభికులను ఉత్సాహపరిచారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు ఈనెల 10న జరుగనుండగా, 13న ఫలితాలు వెలువడతాయి.

నిరాబండరత చాటుకున్న వెంకయ్య

విజయవాడ,మే2(యదార్థవాది) మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మరోమారు తన నిరాడంబరతను చాటుకున్నారు. విజయవాడ నగరంలోని మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీలో పాక ఇడ్లీ సెంటర్‌లో వెంకయ్య నాయుడు టిఫిన్ చేశారు. మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావుతో కలిసి వెంకయ్య నాయుడు నేతి ఇడ్లీ తిన్నారు. ఈ ఇడ్లీ తినేందుకే గన్నవరం నుంచి ప్రత్యేకంగా వెంకయ్యనాయుడు విజయవాడ వచ్చారు. నాణ్యమైన ఇడ్లీ అందిస్తున్నారని హోటల్ యజమాని కృష్ణప్రసాద్‌ను ప్రత్యేకంగా ఆయన అభినందించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ... పాక ఇడ్లీ అంటే తనకు చాలా ఇష్టమన్నారు. గతంలో ఎప్పుడో ఒక్కసారి ఇక్కడ ఇడ్లీ తిన్నానని గుర్తుచేశారు. నాణ్యమైన ఇడ్లీ తినాలనిపించి ఇక్కడకు వచ్చానని పేర్కొన్నారు. సంప్రదాయ వంటలనే ఆహారపు అలవాట్లుగా మార్చుకోవాలని సూచించారు. పిజ్జా, బర్గర్లు ద్వారా ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని చెప్పారు. యువతకు కూడా మన వంటకాల రుచులను చూపించి అలవాటు చేయాలన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు శ్రద్ద పెట్టాలని ఆయన సూచించారు. అమ్మ చేతి ముద్ద ఎప్పుడూ అమృతమేనన్నారు. అలాగే మన సంప్రదాయ వంటలే మనకు బలమన్నారు. వ్యాయామం మనకి ఎంత ముఖ్యమో మన వంటలే తినడం అంతే ముఖ్యమని తెలిపారు. తాను ఎటువంటి రాజకీయ వ్యాఖ్యలు చేయనన్నారు. అలాగే పాక ఇడ్లీ యజమాని కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... నలభై యేళ్లుగా ఇక్కడ ఇడ్లీ సెంటర్‌ను నడుపుతున్నామని తెలిపారు. మా నాన్న మల్లికార్జున రావు ఈ హోటల్‌ను స్థాపించారు. పాక ఇడ్లీగా ప్రసిద్ధి చెందడంతో ప్రముఖులు కూడా వస్తుంటారు. ఈరోజు వెంకయ్య నాయుడు తమ హోటల్‌లో టిఫిన్ చేయడం ఆనందంగా ఉంది. హఠాత్తుగా రావడంతో మేము కూడా ఆశ్చర్య పోయాం అని పేర్కొన్నారు.

ప్రయాణికుల భద్రతకు అభయ యాప్

మొదటిపేజీ తరువాయి..

పోషించనుంది. రాష్ట్రంలో ప్రయాణికుల భద్రత కోసం తీసుకొచ్చిన తొలి యాప్‌గా అభయ యాప్‌కు గుర్తింపు దక్కింది. సిరిసిల్లలోని మినీ స్టేడియంలో జరిగిన జిల్లా పోలీస్ క్రీడల ముగింపు కార్యక్రమంలో ఈ అభయ యాప్‌ను మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. జిల్లాలోని ఆటో రిక్షాలు, క్యాబ్‌లలో ప్రయాణికులకు మరింత భద్రత, సౌకర్యాలను కల్పించడం కోసం క్యూ అర్ కోడ్‌ను అమల్లోకి తీసుకువచ్చిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను, పోలీస్ యంత్రాంగాన్ని మంత్రి అభినందించారు. జిల్లాలోని ఆటోలు, క్యాబ్‌ల యాజమానుల నుంచి అవసరమైన డాక్యుమెంట్లు, సమాచారం సేకరించి డిజిటలైజ్ చేసి క్యూ ఆర్ కోడ్ రూపంలో తీసుకొచ్చారు. ప్రయాణికులు ఆటో లేదా క్యాబ్‌లోని క్యూ అర్ కోడ్‌ను స్కాన్ చేసినప్పుడు డ్రైవర్ ఫోటో వివరాలతో పాటుగా వాహనానికి సంబంధించిన వివరాలు వస్తాయి. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్, ఎమర్జెన్సీ కంప్లెయింట్, రేటింగ్ అనే మూడు రకాల ఆప్షన్‌లు కనిపిస్తాయి. ప్రయాణికులు సురక్షితం కాదనే పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పుడు కాల్ లేదా టెక్స్ట్ రూపంలో ఫిర్యాదు చేస్తే వాళ్లు ప్రయాణిస్తున్న వాహనం లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు వెళ్తుంది. వారు వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందజేస్తారు. డ్రైవర్ అసభ్యకర ప్రవర్తన, ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, హిట్ అండ్ రన్ చేసిన సందర్భాల్లో అభయ యాప్ ద్వారా కంప్లెయింట్ చేయవచ్చు. అందుకే ప్రయాణికులు సురక్షితంగా గమ్యం చేరడానికి ఈ యాప్ తోడ్పడుతుంది.

చంద్రబాబు తిరుపతి పర్యటన వాయిదా

మొదటిపేజీ తరువాయి..

పర్యటనను రెండ్రోజులు వాయిదా వేసుకున్నారు. ఈ నెల 4 వ తేదీ నుండి మూడ్రోజుల పాటు తిరుపతి జిల్లాలో చంద్రబాబు పర్యటించ నున్నారు. ఈ మేరకు టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయ వర్గాలు ప్రకటించాయి. మే 4వ తేదీన సూళ్లూరుపేట, 5న గూడూరు, 6న వెంకటగిరి నియోజకవర్గాల్లో బాబు పర్యటిస్తారు. 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' పేరుతో నిర్వహించనున్న కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. రోడ్ షోలు నిర్వహిస్తారు. పలు ప్రాంతాల్లో ప్రసంగించనున్నారు. 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని మళ్లీ వేగవంతం చేయాలని పార్టీ నిర్ణయించింది. దీనికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని, అన్ని నియోజకవర్గాల్లో వేగవంతంగా ఈ కార్యక్రమం చేపట్టాలని పార్టీ నాయకులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు చంద్రబాబు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి టీడీపీపై ఆదరణపెంచే విధంగా ప్రయత్నాలు చేయాలని పార్టీ నేతలకు బాబు సూచనలు చేశారు.

అండగా ఉంటాం

రాజన్న సిరిసిల్ల,మే2(యదార్థవాది): పంటనష్టపోయిన రైతులు ఆందోళన చెందొద్దని, ప్రభుత్వం అండగా ఉందని, వారిని ఆదుకుంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు భరోసా ఇచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గోపాలపల్లిలో క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి.. రైతులను ఓదార్చారు. అధైర్యపడొద్దని, కేసీఆర్‌పై నమ్మకం ఉంచాలన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులకు భరోసానిచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అకాల వర్షాలకు రైతులు నష్టపోయారన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ స్వయంగా పంటలను పరిశీలించి, రైతులకు భరోసాను ఇచ్చారన్నారు. వడగళ్ల వానలు రైతుల నోట్లో మన్నుకొట్టాయని, పుష్కలంగా నీరుండడంతో సమృద్ధిగా పంట చేతికివచ్చిందన్నారు. బీఆర్ఎస్ అంటేనే భారత రైతు సమితి అన్నారు. గ్రామీణ కష్టాలను తెలిసిన నేత కేసీఆర్ అని, ఇవాళ జలవనరులు పెరిగాయంటే కేసీఆర్ సంకల్పం వల్లే సాధ్యమైందన్నారు. రైతులకు కేసీఆర్ అండగా ఉంటారన్నారు. 19వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, ఎకరానికి రూ.10వేల నష్ట పరిహారం అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని రైతులంతా విశ్వాసంతో ఉండాలని, ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసానిచ్చారు. ఇప్పటికే ఏడున్నర లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు కేటీఆర్ తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. త్వరలోనే డబ్బులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ఏ కల్చర్ వద్దని గొంతు చించుకున్నారో.. ఇప్పుడు అదే కల్చర్‌ను కర్నాటకలో అవలంబిస్తున్నారని విమర్శించారు. ప్రధాని కర్ణాటకకే ప్రధానినా? మిగతా రాష్ట్రాల్లో సిలిండర్, పాలు ఎందుకు ఇవ్వరని అంటూ అంటూ విమర్శించారు. పిరమైన ప్రధానిని ఓడిరచి బుద్ధి చెప్పాలన్నారు. అదానీ కొన్న ఎయిర్‌పోర్ట్‌కి జీఎస్టీ లేదు కానీ.. పాలు కొన్న సామాన్యుడికి జీఎస్టీ ఉందంటూ ఆరోపించారు.నరేంద్రమోదీ దేశానికా..? లేక కర్నాటక రాష్ట్రానికి ప్రధానమంత్రా..? అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కర్ణాటకలో ఎన్నికల సందర్భంగా.. మూడు సిలిండర్లు ఫ్రీ ఇస్తామని బీజేపీ మేనిఫెస్టోలో పేర్కొన్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ తీసుకున్న ప్రతి నిర్ణయం పేద ప్రజల కోసం ఉంటుందన్నారు. అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోయారని, సీఎం కేసీఆర్ స్వయంగా పంట పొలాలను పరిశీలించారని చెప్పారు. రాళ్ల వాన కారణంగా వరి ధాన్యం తడిసిపోయిందని, నష్టపోయిన పంట పొలాలను తాను కూడా స్వయంగా పరిశీలించానని తెలిపారు. రాష్ట్రంలో నీళ్లు ఎక్కువగా ఉండడం వల్ల రైతులు వరి పొలాలు సాగు చేశారని మంత్రి కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అంటే రైతు ప్రభుత్వం అని చెప్పారు. సిరిసిల్ల జిల్లాలో 13 మండలాల్లో 19 వేల ఎకరాలలో పంట నష్టం జరిగిందని ప్రాథమికంగా అధికారులు అంచనా వేశారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి రైతు నమ్మకంగా ఉండాలన్నారు. సివిల్ సప్లై ద్వారా 7 1/2 లక్షల టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేశామన్నారు. గతం కంటే ఈసారి ఎక్కువగా వరి ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రాష్ట్రంలో రైతులెవరూ ఆందోళన చెందవదన్నారు.

బజరంగ్‌దళ్ ను నిషేధిస్తాం

బెంగళూరు,మే2(యదార్థవాది): కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేసింది. మేనిఫెస్టోలో హామీల వర్షం కురిపించింది. తాము ప్రభుత్వంలోకి వస్తే.. ఉచిత విద్యుత్, ఉచిత రవాణా, నిరుద్యోగ భృతి వంటివి ఇస్తామని ప్రకటించింది. నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు రెండేళ్లపాటు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని, నిరుద్యోగ డిప్లొమా హోల్డర్లకు నెలకు రూ.1500 ఇస్తామని ప్రకటించింది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కుటుంబానికి చెందిన ప్రతి మహిళకు నెలకు రూ.2,000. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని ప్రకటించింది. ఎస్సీలకు 15 శాతం నుంచి 17, ఎస్టీలకు 3 నుంచి 7, మైనారిటీ రిజర్వేషన్లు 4 పునరుద్ధరణ చేస్తామని ప్రకటించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు డికె శివకుమార్, సిద్దరామయ్యలు మేనిఫెస్టో విడుదల చేశారు. లింగాయత్‌లు, వొక్కలింగలు, ఇతర వర్గాల రిజర్వేషన్లను పెంపు... 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. బజరంగ్ దళ్, వంటి సంస్థలను నిషేధం విధించడంతోపాటు చట్ట ప్రకారం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటామని అన్నారు. మిల్క్ క్రాంతి పథకం కింద రోజుకు 1.5 కోట్ల లీటర్ల పాల ఉత్పత్తి జరిగేలా చేస్తాం అని తెలిపారు. రైతులకు పాల సబ్సిడీని రూ.5 నుంచి రూ.7కి పెంచనున్నట్లు ప్రకటించారు. అధికారంలోకొస్తే బజరంగ్‌దళ్‌ను బ్యాన్ చేస్తామని కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో ప్రకటించింది. అలాగే మైనార్టీ రిజర్వేషన్లను పునరుద్దరిస్తామని తెలిపింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకొస్తే బజరంగ్‌దళ్‌ను బ్యాన్ చేస్తామని కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో ప్రకటించడం కలకలం రేపుతోంది. మైనారిటీ, మెజార్టీకి సంబంధం లేకుండా బజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామని వెల్లడిరచి ప్రకంపనలు రేపింది. మరోవైపు కాంగ్రెస్ హామీ సంతుష్టీకరణ రాజకీయాలకు పరాకాష్ట అని భారతీయ జనతా పార్టీ మండిపడిరది. బజరంగ్ బలీకి జై అనే నినాదాలు చేస్తే.. కాంగ్రెస్ అడ్డుకోవాలనుకోవడం హనుమంతుడిని అవమానించడమేనని బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర విమర్శించారు. మే 10న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి చెబుతారని ఆయన చెప్పారు.ఇటు ఢల్లీలో బజరంగ్ దళ్ కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. కాంగ్రెస్ హామీపై సంఘ్ పరివార్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఎఫ్ఐని బ్యాన్ చేయడం ద్వారా కర్ణాటకను బీజేపీ సురక్షితంగా ఉంచిందని కేంద్ర హోం మంత్రి ఇటీవలే ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించారు. చట్ట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడుతుండటంతో గత ఏడాది సెప్టెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం పీఎఫ్ఐని నిషేధించింది. మే 10న జరిగే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పీఎఫ్ఐ, బజరంగ్ దళ్ అంశాలు కీలకం కానున్నాయి. మరో వారం రోజులు ఎన్నికల ప్రచారానికి అవకాశం ఉండటంతో బజరంగ్ దళ్ అంశంపై కర్ణాటక రాజకీయాలు మరింత వేడెక్కనున్నాయి. మే 13న ఫలితాలు వెలువడనున్నాయి. 224 అసెంబ్లీ స్థానాలున్న కర్ణాటకలో అధికారం చేపట్టడానికి కావాల్సిన మ్యాజిక్ నెంబర్ 113 కోసం ముమ్మరంగా యత్నిస్తున్నారు.

నేడు విజయనగరంలో
సిఎం జగన్ పర్యటన

విశాఖపట్టణం,మే2(యదార్థవాది) : భోగాపురం విమానాశ్రయానికి సిఎం జగన్ బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేసినట్లు మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. రూ.4,592 కోట్లుతో 2,203 ఎకరాల్లో నిర్మించనున్న పనులను జీఎంఆర్ సంస్థ కాంట్రాక్టును పొందింది. ముఖ్యమంత్రి జగన్ బుధవారం విజయనగరం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు భోగాపురం మండలం ఎ.రావివలస గ్రామం వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 10.25 గంటలకు సవరవిల్లి వద్ద జీఎంఆర్ ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌ను పరిశీలిస్తారు. అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం, తారకరామతీర్థసాగర్ సాగునీటి ప్రాజెక్టు పెండిరగ్ పనులు, చింతపల్లిలో ఎఫ్లోటింగ్ జెట్టీ పనులకు శంకుస్థాపన ఫలకాలను ఆవిష్కరిస్తారు. 10.55 గంటలకు బహిరంగసభ వద్దకు చేరుకుని ప్రసంగిస్తారు. ఇదిలావుంటే టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై సినీ నటుడు సూపర్‌స్టార్ రజనీకాంత్ చేసిన వ్యాఖ్యలనే వ్యతిరేకించామని మంత్రి అమర్నాథ్ అన్నారు. సినిమాల్లో మాత్రమే రజనీకాంత్ సూపర్‌స్టార్ అని, ఒక్కసారి చెబితే వందసార్లు ఫీల్ అవడానికి రాజకీయాలు సినిమా కాదని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. ఈ విషయం అర్థమయ్యే రజనీకాంత్ పార్టీ విషయంలో వెనక్కి తగ్గారనుకుంటున్నానని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే టీడీపీ ప్రభుత్వం హయాంలో మంజూరైన భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు 2019 డిసెంబరులో శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లుగా దీన్ని నిర్లక్ష్యం చేసింది. ఎన్నికలు మరికొన్ని నెలలు మాత్రమే ఉన్న తరుణంలో విమానాశ్రయ పనులను చేపట్టింది. అయితే ఇదివరకు శంకుస్థాపన చేసిన పనులకు మళ్లీ చేసి ప్రచారం పొందాలని వైసీపీ పాలకులు భావిస్తున్నారని టిడిపి విమర్శిస్తోంది. దీంతో ప్రభుత్వ ధనాన్ని భారీగా ఖర్చు చేసి మే 3న బుధవారం సీఎం శంకుస్థాపన చేసేందుకు సన్నద్ధం చేశారని మండిపడ్డారు. అయితే ఇన్నాళ్లూ దీనిజోలికి వెళ్లకుండా భూసేకరణ పేరుతో కాలం గడిపి ఇప్పుడు మళ్లా శంకుస్థాపనకు సిద్ధం కావటం విమర్శలకు తావిస్తోంది. టిడిపి ప్రభుత్వ హయాంలో మంజూరైన గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని వైసీపీ నాయకులు ప్రతిపక్షంలో ఉంటూ వ్యతిరేకించారు. విమానాశ్రయ భూ సేకరణను వ్యతిరేకించారు. ప్రతిపక్ష నాయకుని హోదాలో వైఎస్ జగన్ 2015 అక్టోబరు 5న గూడెపువలస బహిరంగ సభలో మాట్లాడుతూ విమానాశ్రయం కోసం సేకరించిన భూములను వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత తిరిగి అప్పగిస్తామని ప్రకటించారు. దీనికి భిన్నంగా ఇప్పుడు శంకుస్థాపనకు సిద్ధం కావడం గమనార్హం. ప్రతిపక్షంలో ఉండగా అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మట్లాడటం.. ఇప్పుడు ఆమాటను నిలబెట్టుకోకపోవటం జగన్‌కే చెల్లిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇన్నాళ్లూ భూ సేకరణను బూచిగా చూపి నాలుగేళ్లు నెట్టుకు వచ్చి శంకుస్థాపన జరిగిన దానికే మళ్లీ చేయటం విడ్డూరంగా ఉందని కేంద్ర విమానయానశాఖ మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు ఎద్దేవా చేశారు.

10 నుంచి తెలంగాణలో
ఎంసెట్ పరీక్షలు

హైదరాబాద్,మే2(యదార్థవాది) : మొదటిసారి తెలంగాణలో ఎంసెట్‌కు 3 లక్షల 20 వేల అప్లికేషన్లు వచ్చాయని ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి వెల్లడిరచారు. మే 10 నుంచి తెలంగాణలో జరగనున్న ఎంసెట్ పరీక్షల నేపథ్యంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.... రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 8 ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే 6 ఎంట్రెన్స్ ఎగ్జామ్ షెడ్యూల్ విడుదల చేశామని ఆయన చెప్పారు. పరీక్షల నిర్వహణ కోసం మొత్తం 137 సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. అందులో భాగంగా తెలంగాణలో 104, ఏపీలో 34 సెంటర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ సారి ప్రతి సెంటర్లో సిట్టింగ్ అబ్జర్వర్స్ ఉంటారని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు నిర్ణీత సమయంలోగా ఎగ్జామ్ సెంటర్ కు చేరుకోవాలని లింబాద్రి సూచించారు. సమయానికి ఎగ్జామ్ సెంటర్ కు చేరుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు తల్లిదండ్రుల మీద ఉందన్న ఆయన... ఒక్క క్షణం లేట్ అయినా పరీక్షా హాల్ లోకి అనుమతి ఉండదని తేల్చి చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఎగ్జామ్ సెంటర్ నిర్వాహకులు చూసుకోవాలని ఆదేశించారు. ఈ సారి ఎడ్ సెట్ ఒకే రోజు సెషన్‌లో పరీక్షలు నిర్వహిస్తున్నా మని చెప్పారు. ప్రైవేటు యూనివర్శిటీ బిల్లు ప్రాసెస్‌లో ఉందన్న లింబాద్రి.. అనుమతి వస్తేనే యూనివర్సిటీగా అది చెల్లుబాటు అవుతుందన్నారు. లేకపోతే అది కాలేజీగానే పరిగణించబడుతుందని తెలిపారు. ఎగ్జామ్ సెంటర్ ఉన్న రూట్లో ఎక్కువ బస్సులు నడపాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ను కోరామని ఆయన స్పష్టం చేశారు.

సి.పి.ఐ.యు. మండల కార్యదర్శిగా ముడి మార్టిన్ గత 30 ఏళ్లుగా నిస్వార్థంగా సిపిఐ పార్టీకి పనిచేసిన కూడా కొంత మంది పార్టీని వారి స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటే వారిని ప్రశ్నించినందుకు పార్టీ నుండి ఆకరణంగా తొలిగించారు. దాంతో ఉద్యమ భావజాలన్నీ దెబ్బ తీసుకోలేక వారికి లోబడి ఉండలేక పేద వర్గాల పక్షాన కార్మిక వర్గాల పక్షాన నిలబడాలనే ఆశయంతో మాజీ శాసనసభ్యులు ప్రజల నాయకుడు ఓంకార్ స్థాపించిన పార్టీ ఎంసీపీ ఐయు పార్టీలోకి రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి సమక్షంలో రాష్ట్ర పార్టీ కార్యాలయం లో పార్టీలో చేరారు. అనంతరం అతని చేతుల మీదుగా మేడిపల్లి మండల కార్యదర్శిగా నియామక పత్రం అందుకోవడం జరిగింది. అనంతరం పార్టీ జెండాను సాహిత్యన్ని తీసుకోవడం జరిగింది ఇక నుండి చివరి క్షణం వరకు పేద ప్రజల పక్షాన కార్మికుల పక్షాన గొంతై నిలబడతానని తెలిపారు.

విద్యార్థులు బలవన్మరణాలు

బాలల హక్కుల కమిషన్ ఆందోళన

విశాఖపట్నం, మే 2 (యదార్థవాది) రాష్ట్రంలోని వివిధ పరీక్ష ఫలితాలు వెలువడిన తరువాత కొంతమంది విద్యార్థులు,వారి తల్లిదండ్రులు బలవన్మరణాలకు పాల్పడుతుండడం విచారకరమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వైర్ పర్సన్ కేసల అప్పారావు,సభ్యుడు గొండు సీతారాం అన్నారు. మంగళవారం ఎంవిపి.కాలనీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వీరు మాట్లాడారు, రాష్ట్రంలో ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు వెలువడిన నాటి నుండి నేటి వరకు 11 మంది విద్యార్థులు,ఒక కుటుంబ సభ్యురాలు బలవన్మరణాలకు పాల్పడడంపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రైవేటు, కార్పొరేటు, పాఠశాలలు,కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు మార్కులే శరణ్యం,మెరుగైన ర్యాంకులు,ఫలితాలే జీవిత దిక్సూచిలాంటి ఒత్తిడి విద్యా విధానాలే ఈ బలవన్మరణాలకు నాంది పలుకుతున్నట్టు ఇటీవల కొన్ని నివేదికలు బహిర్గతం చేస్తుండడం ఆవేదన కలిగిస్తోందని అన్నారు,అలాగే కొన్ని ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియాల్లో ఇటువంటి మరణాల పైవార్తలకు,ఫోటోల ప్రచురణకు ప్రాధాన్యతని వ్వడం వల్ల మరింత మంది విద్యార్థుల లేత హృదయాలను ఆత్మహత్యల వైపు ప్రభావితమయ్యే అవకాశాలు ఎక్కువ శాతమన్నారు, దీనిని తగ్గించేందుకు మీడియా మిత్రులు సమాజానికి చేయూతనిచ్చి సహకరించాలని అన్నారు, విద్యార్థులతో అన్ని యాజమాన్యాలు స్నేహపూర్వక వాతావరణం గల మనోధైర్యం కల్పించాలని తోటి విద్యార్థులు ఉన్నపుడు హెచ్చు తగ్గులు మార్కులపై హేళన చేయడం, కించపరిచే విధంగా మాట్లాడటం చేయకూడదని,చెడు స్నేహాలు, అలవాట్లు జోలికి పోకుండా ఉండేందుకు నిరంతరం పిల్లలను మంచి వాతావరణంలో పర్యవేక్షణ చేయాలని సూచించారు.

కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

వేతనాల పెంపు పట్ల మున్సిపల్ కార్మికుల హర్షం

కోదాడ, మే 2 (యదార్థవాది): కార్మికుల పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి రుణపడి ఉంటామని బిఆర్ఎస్ టి యు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీమ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పారిశుద్ధ్య కార్మికులకు మేడే కానుకగా ముఖ్యమంత్రి కేసీఆర్ వేతనం 1000 రూపాయలు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కెసిఆర్ చిత్రపటానికి కార్మికులతో కలసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో ధర్నాలు, ఆందోళనలు చేస్తే తప్ప జీతాలు పెంచేవారు కాదని నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ అడగకుండానే కార్మికులకు జీతాలు పెంచడంతోపాటు వారి సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. కార్మికులందరి పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు కొమ్ము నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కుడుముల గోపి, కర్ల ప్రసాద్, వెంకటేశ్వర్లు, వీరేశం, దాసు, దొంగరి శ్రీను, నాగరాజు, జానీ తదితరులు పాల్గొన్నారు..

స్ఫూర్తినిస్తున్న.. మమతల పందిరి సేవలు

హనుమాన్ జంక్షన్, మే 2 (యదార్థవాది) బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్ గ్రామంలోని సమీప ఏపూరు చెరువుగట్టు వద్ద మమతల పందిరి సేవా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం భాగంగా నేడు రోజువారి కూలీలకు భారీ వర్షంలో సైతం అమృత వాహిని వెహికల్ ద్వారా మమతల పందిరి సభ్యులు వర్షాన్ని కూడా లెక్క చేయకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మమతల పందిరి గ్రూప్ సభ్యులంతా అన్నార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. అనంతరం గ్రూప్ సభ్యులు డాక్టర్ యనమదల రమేష్, వడ్డిల లక్ష్మీ కుమారి జన్మదిన వేడుకలను వారి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మమతల పందిరి వ్యవస్థాపకులు లంక రమేష్ మాట్లాడుతూ నేటి అన్నదాన కార్యక్రమం నాకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, పేదలకు ఒక్కరోజైనా ఆకలి తీర్చామనే సంతృప్తి కలిగిందని, వారితో కలిసి కూర్చుని భోజనం చేయడం నాకు జీవితంలో మర్చిపోలేని రోజు అని, మా గ్రూప్ సభ్యుల జన్మదిన వేడుకలు కూడా ఇలాగే వారి సమక్షంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈరోజు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన శేషగిరి మల్లేశ్వరి, సత్తార్ అబ్దాస్, ఆకుల సుబ్బారావులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పీఠం అన్నదాన సంఘము మరియు సేవా సదనం అధికార ప్రతినిధి పొట్లూరి శ్రీ సత్య ఫణీంద్ర కుమార్, చలసాని కుసుమ కుమారి, కంపసాటి కొండలు, బొత్స శేఖర్, మొవ్వా రాజా తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసి ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జోన్-2, వార్డు నెంబర్ 12లో గల బిఆర్టిఎస్ రోడ్డు సాయిబాబా దేవాలయం రోడ్డు నందు జరుగుచున్న రోడ్డు పనులను పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టి, జరుగుచున్న రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూపరింటెండింగ్ ఇంజనీర్(ప్రాజెక్ట్స్) గోవిందరావును కమిషనర్ ఆదేశించారు. సాయి బాబా దేవాలయం నుండి చిన్నగదిలికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ లతో పాటు, రోడ్డు మధ్య విభాగినిలను కూడా ఏర్పాటు చేసి రోడ్డును నిర్మించాలన్నారు. అవసరమైన చోట కల్వర్టు నిర్మాణం చేసి, గ్రీన్ ఫెన్సింగ్ వేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆ వార్డులో రోడ్లపై వ్యర్థాలను గమనించిన కమిషనర్ 12వ వార్డులో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ సరిగా ఎందుకు జరగడం లేదని శానిటరీ ఇన్స్పెక్టర్ ను నిలదీశారు. ఇక పై రోడ్లపై, డంపర్ బిన్నుల వద్ద వ్యర్థాలు కనిపించకూడదని, ప్రతి రోజూ ప్రతి ఇంటి నుండి శత శాతం వ్యర్థాల సేకరణ జరగాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం విశాఖ నగరంలో నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అధికారులకు కేటాయించిన విధులను, వేదిక వద్ద అవసరమగు ఏర్పాట్లను, పరిసరాలు అన్ని పరిశుభ్రంగా ఉండేటట్లు విధులను నిర్వర్తించాలని జివిఎంసి అదనపు కమిషనర్లు డాక్టర్ వి.సన్యాసిరావు, వై శ్రీనివాసరావులను, పర్యవేక్షక ఇంజినీర్లు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి లను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో సూపరింటెండింగ్ ఇంజనీర్లు గోవిందరావు, శాంసన్ రాజు, కృష్ణారావు, సత్యనారాయణ రాజు, కార్యనిర్వాహక ఇంజనీర్ వి.వెంకటేశ్వరరావు, డిఈఈ జి శ్రీనివాసరాజు, ఏఈలు ఈశ్వర్ గుప్తా, శివ తదితరులు పాల్గొన్నారు

అనంచిన్నికి విశిష్ట పురస్కారం..?

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య జే.డీ లక్ష్మీనారాయణ హాజరు

గుంటూరు, మే 2 (యదార్థవాది) తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గుంటూరు రెవెన్యూ కళ్యాణ మండపంలో ఉత్తమ జర్నలిస్టుల ఉగాది పురస్కారాల కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ వేడుకలో భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రముఖ పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరరావుకు విశిష్ట పురస్కారాన్ని అందజేశారు. రూ.50 వేల నగదు పురస్కారాన్ని సిబిఐ మాజీ డైరెక్టర్ జే.డీ లక్ష్మీనారాయణ అందించారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘ వ్యవస్థాపకులు మేడవరపు రంగనాయకులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టులు ప్రస్తుత ఎన్నో కష్టమైనా పరిస్థితులను ఎదుర్కొంటూ ఈ వృత్తిలో నిలబడుతున్నారని జర్నలిస్టులు అంటే దేశానికి వెన్నుముక్క లాంటివారని వారిని ప్రశంసించారు. ఈ రీతిగా ఈ తెలుగు జర్నలిస్టుల సంఘాన్ని ఏర్పాటు చేసిన రంగనాయకులును ప్రశంసించారు. ఈ సంఘం ద్వారా జర్నలిస్టుకి ఎన్నో మెరుగైన లబ్దులు ఉన్నాయని తెలియజేశారు. జర్నలిస్టులు అందరూ ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని సమాజాన్ని బాగుచేయాలని తెలియజేసారు ఈ రోజులో ఏదో ఒక పార్టీకి న్యాయం చేసేవారు కాక సమాజానికి న్యాయం చేసేవారుగా నిజాయితీగా సమాజని మెరుగుపరుచుకునేందుకు జర్నలిజం ఉపయోగపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రెండు రాష్ట్రాల నుంచి భారీగా జర్నలిస్టులు తరలిరావడం జరిగింది. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

క్రీడాకారున్ని సన్మానించిన యునైటెడ్ ఫ్రెండ్స్

హనుమాన్ జంక్షన్, మే 2 (యదార్థవాది): బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్ యునైటెడ్ ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ షూటింగ్ బాల్ క్రీడాకారుడు గోగులమూడి విజయ కుమార్‌ని సన్మానించిన యుఎఫ్ఓ టీం సభ్యులు. ఈ సందర్భంగా యుఎఫ్ఓ ప్రెసిడెంట్ బొల్లెద్దు భాగ్యరాజు మాట్లాడుతూ%%, కృష్ణా జిల్లాలో షూటింగ్ బాల్ క్రీడను అభివృద్ధి చేస్తున్నటువంటి గోగులమూడి విజయకుమార్ సన్మానించడం సంతోషంగా ఉందని, ముమ్మందు ఈ షూటింగ్ బాల్ క్రీడా మరింత ఆదరణ పొందుతుందని, ఈ క్రీడ పట్ల యువత ఆకర్షితులు అవుతున్నారని అన్నారు. అంతర్జాతీయ షూటింగ్ బాల్ క్రీడాకారుడు విజయకుమార్ మాట్లాడుతూ యునైటెడ్ ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయమని, గత నాలుగు సంవత్సరాలనుండి కరోనా సమయంలో మిత్రుల సాయంతో ఉచితంగా మెడిసిన్స్, పేద వారికి దుస్తులు, నిత్యావసర సరుకులు, ఇంకా ముఖ్యంగా కరోనా సమయంలో రోజు వంటలు వండి వలస కార్మికులకు, యాచకులకు సుమరు 65 వేల మందికి ఆహారపు పొట్లాలను అందించడము చాలా గొప్ప విషయమని, వీరవల్లి గ్రామంలో పేద విద్యార్థుల కోసం ఉచితంగా కంప్యూటర్ శిక్షణ కూడా అందించడం అభినందనీయమని అన్నారు. ఈ సన్మానము నాకు స్ఫూర్తిని నింపిందని షూటింగ్ బాల్ క్రీడాకు కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ పరశు రాముడు సేవలు వెలకట్టలేనివని, అందువలనే క్రీడాకారులు ఈ ఆట పట్ల శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యు ఎఫ్ ఓ టీం సభ్యులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం మోసం

జనసేన పార్టీ అవనిగడ్డ నాయకులు గుడివాక శేషుబాబు

అవనిగడ్డ, మే 2 (యదార్థవాది) రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజనులో వరి ధాన్యం కొనుగోళ్ళ విషయంలో రైతులను అడుగడుగునా మోసం చేస్తూనే ఉందని జనసేన పార్టీ అవనిగడ్డ నాయకులు గుడివాక శేషుబాబు అన్నారు. అవనిగడ్డ జనసేన కార్యాలయంలో శేషుబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఏ ఒక్క పంట కూడా సక్రమంగా రైతు చేతికి దక్కలేదన్నారు. పంట చేతికి అందే సమయంలో వర్షాలు, తుఫానులు రావటం,పంట నష్టపోవటం ఈ ప్రభుత్వంలో పరిపాటిగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విపత్తుల వేళ ఆదుకుంటామని ప్రకటనలు ఘనంగా ఇస్తూ పరిహారం ఊసు ఎత్తటం లేదన్నారు. ధాన్యం కొనుగోళ్ళ అంశంలోనూ ఆఫ్ లైనులో తోలుకోమని అధికారుల మాటలు నమ్మి పంట మొత్తం మిల్లులకు తోలిన రైతులకు ఇప్పటివరకు దిక్కు లేదన్నారు. రైతులు వేసిన పంటల వివరాలు ఈ క్రాప్ ద్వారా అధికారులు నమోదు చేయించారని, ఇప్పుడు పంటను ఎందుకు కొనుగోలు చేయలేక పోతున్నారని, ధాన్యం కొనుగోలు కోసం ప్రతిసారీ ప్రభుత్వం నుండి అనుమతులు రావాలి అంటూ కాలయాపన చేయడం విద్దూరం అని ఎద్దేవా చేశారు. అకాల వర్షాల వలన మొక్క జొన్న పంట కూడా తడిసి పోయిందని, మద్దతు ధరకే ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా సమస్యలు అన్ని పరిష్కారం చేయకపోతే ఉద్యమం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాక శేషుబాబు, ఎంపీటీసీ బొప్పన భాను, ఎంపీటీసీ కటికల వసంత్, బచ్చు వెంకటనారాయణ, బచ్చు శ్రీహరి, నారే పాలెం శంకర్రావు, గుగ్గిలం అనీల్, చుందూరు రమేష్, భోగి రెడ్డి బాలాజీ, పప్పు శెట్టి శ్రీను, తుంగల నరేష్, కోసూరి అవినాష్, రేపల్లె రోహిత్, వార్డు మెంబర్ కమ్మిలి సాయి భార్గవ్, బొప్పన పృద్వి, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్
- ఓపియస్,జేపీస్,లను రెగ్యులరైజేషన్ చేయాలి.

అడ్డగూడూర్, మే 2 (యదార్థవాది) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న శాంతియుత సమ్మెకు మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ 2018 సంవత్సరంలో ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం పరీక్షలు అర్హత సాధించి సంపూర్ణంగా మెరుగైన సేవలు అందించిన వారికి మూడు సంవత్సరాల తర్వాత రెగ్యులర్ చేస్తానని నిబంధనలో ప్రకటించి మరొక సంవత్సరం పొడగించి నాలుగు సంవత్సరాలు గడిచినప్పటికీ క్రమబద్ధీకరించకపోవడం బాధాకరమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ పెట్టుకొని దేశవ్యాప్తంగా వెళ్తున్నారే తప్ప తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్యోగస్తులు అనేక ఇబ్బందులతో అలమటిస్తున్నారు తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పంచాయతీ సెక్రెటరీ లను రెగ్యులర్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పెరిక రాకేష్, నవీన్, మహేష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

కాపు కళ్యాణ మండపాకి ఎమ్మెల్యే సాయం

హనుమాన్ జంక్షన్, మే 2 (యదార్థవాది) బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామంలో స్థానిక ఇంద్రానగర్ వద్ద నిర్మిస్తున్న శ్రీ కృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపానికి గన్నవరం శాసనసభ్యులు డా.వల్లభనేని వంశీ మోహన్ ప్రభుత్వం నుంచి 25 లక్షల రూపాయలు గ్రాంట్ సెక్షన్ చేయించారు. దీంతో పాటు త్వరితగతిన పూర్తి చేస్తే నా వంతు సహకారం నేను అందజేస్తానని హామీ ఇచ్చారు. గతంలో స్థలాన్ని బాగు చేయుటకు మట్టి తోలటం కోసం పది లక్షల రూపాయలు సొంత నిధులు కేటాయించిన విషయం మనందరికీ తెలిసిందే.రాష్ట్ర నాటక రంగ డైరెక్టర్ నక్క గాంధీ ఆధ్వర్యంలో మండల కాపు సంఘం నాయకులు అందరూ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువాతో సత్కరించి శాసనసభ్యుల వల్లభనేని వంశీ మోహన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి వెంకట రామాంజనేయులు, అల్లంశెట్టి శ్రీనివాసరావు, చోడే లక్ష్మణ రావు, నూకల కృష్ణ బాలాజీ, వడ్డీ గిరి, తోట రమేష్, ముప్పు గిరి, సముద్రాల రాజబాబు, మాణిక్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణే లక్ష్యం : ఎమ్మెల్యే

తాండూరు, మే 2(యదార్థవాది) ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు అందుబాటులోనే ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెల్లడించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సందర్శించి జిల్లా మానసిక ఆరోగ్య చికిత్స కేంద్రాన్ని, పయో వృద్ధుల ఫిజియోథెరపీ క్లినిక్ ను సూపరింటెండెంట్ డాక్టర్ దరిమిది రవిశంకర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ పల్వన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ దరిమిది రవిశంకర్ ఆధ్వర్యంలో అందుతున్న మెరుగైన వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సుఖ ప్రసవాలు చేయడం జరుగుతున్నాయని జిల్లాలోని గర్భిణీ స్త్రీలు మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో సుఖ ప్రసవాలు చేసుకుని తల్లి శిశువు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవిందర్ యాదవ్, ఆర్ఎంఓ డాక్టర్ ఆనంద్ గోపాల్ రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సలహాదారులు డాక్టర్ రమణబాబు, ఫిజియోథెరపీ వైద్యులు రిజ్వానా బేగం, సీనియర్ సహాయకులు శ్రీధర్ గౌడ్, ఆసుపత్రి వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

గంభీరావుపేట, మే 2 (యదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నా గంపేట గ్రా మంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్ర హ్మోత్సవం ని ర్వహించనున్నట్లు ఆలయ నిర్మాత వేముల నర్సయ్య లక్ష్మి తెలిపారు.2వ తేదీ ఉదయం స్వామి వారి అభిషేకం, 7 గంటల నుంచి రక్షాబంధనం, నవ బ్రాహ్మ కలశ స్థాపన, నివేదన, తీర్థప్రసాద గోస్టి, 3వ తేది నుండి పున్యవచనం, స్థాపితం దేవత పూజా,అంకురార్పణ, ద్వాజప్రతిస్త, యాగశాల ప్రవేశం, తీర్థప్రసాద గోష్ఠి 4వ తేదిన ఉదయం 8 గంటలకి స్థాపితం దేవత పూజా, మూల మంత్ర, హవనం, గ్రామ బలి,12 గంటలకి శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ వారి కళ్యాణం ఆనంతరం అన్నదాన కార్యక్రమం సాయంకాలం పల్లకిలో ఊరేగింపు నిర్వహిస్తారు అనీ ఆలయ అర్చకులు పంచరత్న మురళి, శ్రీమాన్ శేకబట్టరు కృష్ణ మాంచర్య, ఫణీంద్ర చార్య, నింబద్రి నర్సింహ చార్య, సత్యనారాయణ చార్యచే కార్యక్రమము జర్పబడును. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దన, కనుక, వస్తు రూపంలో కానుకలు సమర్పించి శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ నాగంపెట్ గ్రామ ప్రజలు తెలిపారు.

బోడుప్పల్లో... విద్యుత్ ఏఈకి లంచం పిచ్చి

రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ : రిమాండ్ కు తరలింపు

బోడుప్పల్, మే 2 (యదార్థవాది) లంచం తీసుకుంటూ బోడుప్పల్ విద్యుత్ శాఖ ఏఈ ప్రసాద్ బాబు అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా దొరుకుపోయారు. ఎసిబి అధికారుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. చిన్న చిన్న కాంట్రాక్ట్ పనులు చేసుకుంటున్న నవీన్ అనే కాంట్రాక్టర్ వద్ద ప్యానల్ బోర్డ్ కోసం ఏఈ ప్రసాద్ బాబును ఆశ్రయించాడు. అయితే తనకు 10వేల రూపాయలు ఇస్తేనే పనిచేస్తానని తెలిపాడు. దీంతో బాధితుడు నవీన్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం ఏ ఈ ప్రసాదబాబు బాధితుడు నవీన్ వద్ద నుండి 10వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం ఏసీబీ అధికారులు విద్యుత్ సబ్ స్టేషనులో సోదాలు నిర్వహించారు. నిందితుడు ప్రసాద్ బాబు పై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు కోర్టుకు రిమాండ్ చేశారు.

కోరుకొండ, మే 2 (యదార్థవాది): స్థానిక సెంటర్ జైల్లో రిమాండ్లో ఉన్న మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి యువ నేత ఆదిరెడ్డి వాసులను సెంటర్ జైల్లో పరామర్శించి ములాకత్ చేసిన టిడిపి నేతలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, మాజీ మంత్రికే.ఎస్.జవహర్, పాలకొల్లుశాసనసభ్యులునిమ్మల రామానాయుడు, గన్ని కృష్ణ, తణుకు మాజీ శాసనసభ్యులు అడుసుమిల్లి రాధాకృష్ణ, తదితరులు, ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ఏ తప్పు చెయ్యని, చిటఫండ్ సభ్యుల నుండి ఏ పిర్యాదు లేని, నిజాయితీ గా వ్యాపారం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర టీడీపీ నాయకులు ఆదిరెడ్డి శ్రీనివాస్‌లను సిఐడి పోలీసులు మొన్న రాజమండ్రిలో అక్రమ అరెస్ట్ తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే బీసీ నేతలపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టు చేయటం చాలా అన్యాయమని అన్నారు. లక్షల కోట్లు దోచి కొని 16 నెలలు జైలు శిక్ష చేసిన ముఖ్యమంత్రి జగన్ పరిపాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ప్రశ్నించిన బీసీ, ఎస్సీ వర్గాలను టార్గెట్ చేస్తూ అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్య ఆయన అభివర్ణించారు.

టీఎన్జీఓ కార్యదర్శి జగదిశ్ కు సన్మానం

కరీంనగర్, మే 2 (యదార్థవాది): కరీంనగర్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టీ ఎన్ జీ వోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మారం జగదిశ్ ఏకగ్రీవంగా ఎన్నికై మంగళవారం రోజున మొట్ట మొదటి సారిగా జిల్లాకు విచ్చేసినటువంటి మారం జగదీష్ కు రామ్ నగర్ లోని తన నివాసంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మర్రి శ్రీనివాస్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు పెంట శ్రీనివాస్, సంకూరి వెంకటేశ్వర్లు, పసుల రవికుమార్, కిషన్ పటేల్‌తో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరంవారుమాట్లాడుతూ బీసీల పట్ల జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని బీసీల రాజ్యాధికారం వచ్చేవరకు పోరాడుతానని వాగ్దానం చేశారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్స్ లలో రిజర్వేషన్లు కల్పించే విదంగా పోరాడుతానని తెలిపారు.

కుట్టు మిషన్ అందజేసిన ఆపద్బాంధవ ఫౌండేషన్

రామడుగు, మే 2 (యదార్థవాది): రామడుగు మండలం వన్నారం గ్రామానికి చెందిన పల్లె రమ్య జీవనోపాధి కోసం ఆపద్బాంధవులు ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రమ్యకి కుట్టు మిషన్ తో పాటు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు చింతల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రమ్య కుటుంబ పరిస్థితి తెలిసిన వెంటనే ఆమె పరిస్థితి గురించి ఫౌండేషన్ సభ్యులతో చర్చించి వారికి సహకారం అందించడం జరిగిందన్నారు. భవిష్యత్ లో తమకు తోసినంతగా రమ్య కుటుంబానికి సహాయం అందిస్తామని తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు దత్తు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన రమ్యకి సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని ఇప్పటివరకు ఫౌండేషన్ ద్వారా నాలుగు వేల కుటుంబాలు లబ్ధి పొందాయని ముందు ముందు ఇంకా చాలా మందికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాడి లక్ష్మీ రాజమల్లు ఎంపీటీసీ జవాజి హరీష్, ఉప సర్పంచ్ కచ్చు లింగయ్య ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు సుధగోని రాజు నుగూరు వంశీకృష్ణ, మాజీ ఎంపీపీ తౌటు మురళి, సుధగోని శంకరయ్య, రుద్రవేణి జితేందర్ కారోబార్ గుంట అజయ్ పెంటి రాజమౌళి చిట్టుకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కిస్మత్ పూర్ రహదారికి త్వరలో పరిష్కారం

ఎంపీ డా.రంజిత్ రెడ్డి

రాజేంద్రనగర్, మే 2 (యదార్థవాది) బండ్లగూడ జగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్ పూర్ నుంచి దర్గా ఖలిజ్ ఖాన్ వెళ్ళే రోడ్డు పనులు పెండింగ్లో ఉన్నాయనీ వాటిని వెంటనే ప్రారంభించాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్.జి.రంజిత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాజేంద్రనగర్ లోని కిస్మత్ పూర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు కిస్మత్పూర్ రోడ్డు సమస్యను అయన దృష్టికి తీసుకువచ్చారు.రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని కొరగా వెంటనే స్పందించిన ఎంపీ రంజిత్ రెడ్డి మంత్రి కేటిఆర్ తో మాట్లాడి వెంటనే ప్రారంభం అయ్యేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే కాలనీలో వీధి దీపాలు కావాలని కాలనీ వాసులు కోరగా వెంటనే ఎంపీ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వేణు గోపాల్ రెడ్డితో మాట్లాడి వెంటనే ఏర్పాటు చెయాలని ఆదేశించారు.

ఫేర్కొన్నారు. రైతు అభివృద్ధి కోరి, రైతు బంధు పథకం, రైతు బీమా ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగాపంటలు పండించడానికి వ్యవసాయ పొలాలకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందన్నారు. గత 40 సంవత్సరాలలో చేయని అభివృద్ధి నాలుగు సంవత్సరాలలో తాండూరును అన్ని విధాల అభివృద్ధి చేయడం జరుగుతుందని వెల్లడించారు. నర్సింగ్ కళాశాల, ఐటిఐ కళాశాల త్వరలో ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. రాబోవు శాసనసభ ఎన్నికలలో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలతో కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ దీపా మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్, పట్టణ అధ్యక్షులు అప్పు, కౌన్సిలర్లు నరుకుల సింధుజ నరేందర్ గౌడ్, విజయ దేవి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్, నరుకుల నరేందర్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నర్మాల గ్రామానికి కేటీఆర్ వరాలు

పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి కేటీఆర్

గంభీరావుపేట, మే 2 (యదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో జెడ్పిటిసి కొమిరిశెట్టి విజయ లక్ష్మణ్ నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశానికి మంత్రి కేటీఆర్ హాజరై కుటుంబ సభ్యులతో కలిసి ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం నర్మల గ్రామంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ధ్యానబోయిన రాజేందర్ నూతన గృహప్రవేశానికి హాజరై కుటుంబ సభ్యులతో పిల్లలతో కాసేపు సరదాగా గడిపారు. అనంతరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో మంత్రి పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ముదిరాజ్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు. నర్మాల గ్రామ ప్రజా ప్రతినిధులు మంత్రి కేటీఆర్ కు గ్రామానికి అవసరమున్న పనులను అడగడంతో ఇరిగేషన్ మానేరు కాలువ మీద బ్రిడ్జి, వరి ధాన్యం ఆరబెట్టుకోవడానికి 10 ఎకరాల భూమి, లైబ్రరీ, మినీ స్టేడియం, అడగడంతో మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా మీకు అవసరమున్న పనులు చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట న్యాప్స్యాల్ చైర్మన్ కొందూరు రవీందర్రావు, జెడ్పి చైర్మన్ న్యాలకొండ అరుణ, పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, ఎంపీపీ వంగ కరుణ, జెడ్పిటిసి కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, సర్పంచులు కోలుముల అంజమ్మ, ఎడబోయిన రాజు, ఎంపీటీసీలు అంజిరెడ్డి, గొర్రె బాలామణి, ఉప సర్పంచ్ పురం శోభారాణి, సీనియర్ నాయకులు గోపాల్ రావు, వెంకటస్వామి గౌడ్, సురేందర్ రెడ్డి, దయాకర్ రావు, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు,కమ్మరి రాజారామ్, ముదిరాజ్ సంఘ సభ్యులు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఓర్వల్ లేకనే..

కాంగ్రెస్ గద్దెలు కూల్చుతున్న బిఆర్ఎస్

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్

డోర్నకల్, మే 2 (యదార్థవాది) పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అధ్యక్షతన రోజు రోజు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడంతో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ గద్దెలు కూల్చడం ఆమానుష చర్యగా భావిస్తూ రోడ్డుపై ధర్నా రాస్తారో చేసిన కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ పర్యవేక్షణ ఎల్లావుల హరికృష్ణ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారో, మండలంలోని గొల్లచర్ల గ్రామ పంచాయతీ పక్కన కొన్ని సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ జెండాను నిర్మించడంతో ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కూల్చడంతో రాస్తారో చేసి కూర్చున్న చోటే మళ్లీ గద్దె నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ హరికృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంగా గాందేయ సిద్ధాంతంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తుంటే గ్రామాలలో కొంతమంది ఓర్వలేక కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ జెండాలను కూల్చివేయటం కార్యకర్తలను బెదిరిస్తున్నారని అలాంటి నాయకులను వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పటానికి గ్రామాలలో ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రోజు రోజు కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక జండాలు కూర్చున్నారని, గొల్ల చర్ల గ్రామంలో కూల్చిన గద్దెను నిర్మించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, మళ్లీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల జోలికి వచ్చిన గ్రామాల్లో గద్దెలు కూల్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెబుతామని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బసవ నాగయ్య, పగిలిపాల వెంకన్న, కాసం శేఖర్, కొండపల్లి కరుణాకర్ రెడ్డి, బోడ రమేష్, గండు బాబు, డిజె శ్రీను, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనాలి

బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి

దేవరుప్పుల, మే 2 (యదార్థవాది): దేవరుప్పుల మండలం, సీతారాంపురం గ్రామంలోని బజెపి సెంటర్లో ఆదివారం అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కుంటున్నారు. అందులో భాగంగా మంగళవారం బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి బజెపి సెంటర్ కు వెళ్లి తడిసిన వరిధాన్యాన్ని పరిశీలించి,తడిసిన ధాన్యంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బజెపి, పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేశామని గొప్పగా చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ఎక్కడా కూడా క్షేత్ర స్థాయిలో కాంటాలు కావడం లేదని అన్నారు. వడ్ల కొనుగోలు విషయంలో కేసిఆర్ సర్కారు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని.. గత మూడు,నాలుగు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు ధాన్యం తడిసి, మొలకెత్తగా రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. మిల్లర్లతో కుమ్మక్కయి రైతులను నట్టేట ముంచుతున్నారని.. రైతులను మిల్లర్లు దోచుకుంటుంటే ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చోద్యం చూస్తూ ఉండడం సిగ్గు చేటని ఆయన ఆగ్రహం వ్యక్తపరిచారు. తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని లేని పక్షంలో బిజెపి కిసాన్ మోర్చ అధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్యాంపు ఆఫీస్ ముట్టడి చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి,కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతి రెడ్డి,జనగామ జిల్లా కిసాన్ మోర్చా ఇంచార్జి రంగారెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్,కో కన్వీనర్ సుంకరనేని కోటేశ్వరు,జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్,దుబ్బ రాజశేఖర్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ కుమార్,జిల్లా కార్యదర్శి సోమన్న, దేవరుప్పుల మండల అధ్యక్షులు భాగాల నవీన్ రెడ్డి,పల్లె కుమార్,పులిగిళ్ళ ఉపేందర్,పాలకుర్తి మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, రాజోజు నరసింహ చారి,బస్వ భాస్కర్,రుద్రోజు ఉప్పలయ్య, దుయేటి వినోద్, కె భాస్కర్, టి అనిల్, పెద్ది యకన్న, పెద్ది కొండయ్య, కె రమేష్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

యంబాయి గ్రామంలో.. తితిదే ధార్మిక కార్యక్రమాలు

బేతంచెర్ల, మే 2 (యదార్థవాది) బేతంచర్ల మండలం, యంబాయి గ్రామంలోని శ్రీ ఆంజనేయ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన భక్తి చైతన్యం కలిగించే ఉద్దేశంతో శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై మూడు రోజులపాటు మద్దయ్య స్వామిచే ప్రవచనాలు, ప్రతిరోజు స్థానిక భజన మండలిచే భజనలు, ముగింపు సందర్భంగా గోపూజ కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మొదటి రోజు శ్రీమద్రామాయణంపై మద్దయ్య స్వామి ప్రవచించారు. ఈ కార్యక్రమంలో ఎన్.పవనయ్య, ఆలయ కమిటీ సభ్యులు సుధాకర్, సుభాన్, బాలస్వామి నాయుడు, రామకృష్ణ,ఏకాంత రెడ్డి, నారాయణ, బసవరాజు, బ్రహ్మానందరెడ్డి, శశి, వెంకటరాముడు, రమణ, దస్తగిరి, దస్తగిరమ్మ, సుంకన్న, నాగమనెమ్మ, వసుంధరతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జనసేనకు అవకాశం ఇవ్వండి

శ్రీరామ్ నగర్ లో పర్యటించిన జనసేన ఇంఛార్జి వినుత కోట

శ్రీకాళహస్తి, మే 2 (యదార్థవాది): శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా పట్టణంలోని మంగళవారం శ్రీరామ్ నగర్ కాలనీ లోని వీధుల్లో పర్యటించి గడప గడపకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ని ఆశీర్వదించి ,జనసేన పార్టీకి ఒక్క అవకాశం కల్పించాలని ప్రజలను కోరడం జరిగింది. ప్రజలకు ఏ సమస్య వచ్చినా నియోజకవర్గంలో,రాష్ట్రంలోజనసేనపార్టీముందుండి పోరాడుతున్నామని తెలిపారు. ఈ ప్రభుత్వం వచ్చాక ప్రజల జీవన ప్రమాణాలలో ఏ మాత్రం మెరుగు లేదని ప్రజలు తెలియజేశారు. సమస్య ఉంది అని చెప్పడానికి కూడా ఏ కేసులు పెడతారో అని భయపడాల్సిన పరిస్థితులు ఉన్నాయని వాపోయారు. అన్ని రేట్లు పెంచి, సంక్షేమం పేరుతో కొద్ది మందికి మాత్రమే మేలు చేసే కార్యక్రమాలు మాత్రమే ఈ ప్రభుత్వం నిర్వహిస్తుంది, ఏ మాత్రం అభివృద్ధి లేదని ప్రజలు వాపోయారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, నాయకులు వెంకటరమణ, నితీష్ కుమార్, జనసైనికులు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

వీరశైవ పురోహితునికి స్వర్ణనంది అవార్డు

రామడుగు, మే 2 (యదార్థవాది) రామడుగు మండల కేంద్రానికి చెందిన వీరశైవ పురోహితుడు పుమ్మడి శివకుమార్ పురోహిత్యం నిమిత్తం పెద్దపెల్లి పట్టణంలో నివాసం ఉంటున్నాడు. కాగా అతని ఆధ్యాత్మిక సేవలను గుర్తించిన హైదరాబాదులోని ఆదర్శ కళానిలయం ఆధ్వర్యంలో సోమవారం త్యాగరాజ గానసభలో స్వర్ణనంది అవార్డుతో పాటు వీరశైవ పురోహితరత్న అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా పెద్దపెల్లి పురోహితులు, రామడుగు గ్రామంలోని చిన్నవాటి మిత్రులు పురెళ్ళ గంగరాజు, గాజుల సంతోష్, రహీం, రాజు, తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ శివకుమార్ కు అభినందనలు తెలిపారు.

ఆర్ఎంపీల భవన నిర్మాణానికి నిధులు

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన ఆర్ఎంపి పిఎంపి వైద్యులు

దేవరుప్పుల, మే 2 (యదార్థవాది) దేవరుప్పుల మండల ఆర్ఎంపి, పిఎంపి మండల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మండలంలోని చిన్నమడుర్ గ్రామంలో కలిసి కామారెడ్డి గూడెం గ్రామానికి వెళ్ళే రోడ్డుకు 'కమ్యూనిటీ హాల్' కోసం గత సంవత్సరం స్థలాన్ని కొనుగోలు చేశామని,అందుకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేయాలని కోరగా, అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే ఐదు లక్షలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి,పిఎంపిలు గ్రామాల్లో ఎల్లవేళలా అందుబాటులో ఉండి చిన్నపిల్లల నుంచి పండు ముదుసలి వరకు వైద్యం చేస్తూ వారితో మమేకమై వారి ప్రాణాలకు రక్షణ కవచమోలే ఉంటారని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్,ఆర్ఎంపి,పిఎంపి జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ, ఆర్ఎంపి,పిఎంపి మండల అధ్యక్షుడు మేకపోతుల వెంకటేశ్వర్లు, కోశాధికారి తీగల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జి.సుధాకర్,సభ్యులు కె.సతీశ్, జి.ఎలెందర్, ఎన్.యాదగిరి, ప్రభాకర్, చక్రపాణి, మహేష్, ఎల్లయ్య, బలయ్య, అశోక్, శ్రీను, చరణ్,శ్రవణ్,సత్యం,సతీశ్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్వో విధులకు ఆటంకం

తాసిల్దార్ ఫిర్యాదు మేరకు రిమాండ్ కు తరలించిన పోలీసులు

అబ్దుల్లాపూర్ మెట్, మే 2(యదార్థవాది) తహసిల్దార్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం తహసీల్దార్ అనితా రెడ్డి సోమవారం తన విధులు నిర్వహించే సమయంలో బాగ్ అంబర్పేట్ కు చెందిన మద్దెల రమేష్ బాబు అను వ్యక్తి తన విధులను ఆటంకపరిచాడని తహసీల్దార్ పోలీసులకు పిర్యాదు చేసింది. దాంతో అతడిపై కేసు నమోదు చేసిన పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు.

చిన్నారులకు స్వర్ణ నంది జాతీయ అవార్డు

పెద్దపల్లి మే 2 (యదార్థవాది) అరవ్ కల నిలయం అధ్యక్షుడు చర్ల ప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాద్, ఆ్యాగారయ గానసభ లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రైవేట్ శర్మ ప్రముఖ సినీ నటులు శ్రీశై రెడ్డి, రామేంద్ర, కుమనన్,బలగం సినిమా నటులు వీరేశ్వరం సత్యనారాయణ, కర్ణాసందం, సమాజేవ్ ,తరుణ సుబ్బారావు చేతుల మీదుగా అరవ్ కల నిలయం వారు ఏగోపు శ్రీశైక ఏగోపు కౌశిక్ లకు అరవ్ స్వర్ణ నంది జాతీయ అవార్డు 2023 అందజేశారు.ఈ సందర్భంగా చిన్నారులు శ్రీశైక్,కౌశిక్ లు మాట్లాడుతూ కరోనా విపత్కర సమయంలో చేసిన సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక అరవ్ కల నిలయం అధ్యక్షుడు చర్ల ప్రకాష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

నాచారంలో వీధి కుక్కల వీరంగం

నాచారం మే 2 (యదార్థవాది) నాచారం అంబేద్కర్ నగర్ లో వీధి కుక్కలు వీరంగం చేశాయి. ఉక్కపోత నివాసానా మధ్యిక ఇంటిపై సమూహంగా 10 వీధి కుక్కలు దున్నపోతులపై దాడి ఘటన చేశాయి. ఇంటి యజమాని సమయానికి స్పందించి పిల్లలను ఇంట్లోకి లాగడం ఈ దృశ్యాన్ని చూసిన ప్రతి ఒక్కరు భయాందోళనకు గురవుతున్నారు. గతంలో ఈ కుక్కల దాడిలో వారి కొడుకు గాయాల పాలయ్యి ఆసుపత్రికి గురయ్యారని అన్నారు. గతంలో జీహెచ్ఎంసి పరిధిలో వీధి కుక్కలు పల్ల చాలామంది బలయ్యారని ఇయటికి వెళ్లాలంటే కుక్కల భయంకరి పిల్లలు భయాందోళనకు గురవుతున్నారని గత నెలలో ఆక్కడున్న స్థానికులకు కూడా చాలామందికి రాబిస్ వ్యాధి సోకి ఆసుపత్రి పాలయ్యారు. దీనిపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాధుడు లేకున్నారు. ఈ సమస్యపై కేటీఆర్ ట్విట్టర్లో పోలీసు, వీడియోలు ట్విట్ చేశామన్నారు. అదేవిధంగా అంబేద్కర్ నగర్ అసోసియేషన్ అధ్యక్షులో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించి పీఖైనంత తొందరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

అంబర్ పేట్, మే2(యదార్థవాది) అంబర్ పేట తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ 80 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు.కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందుకున్న లబ్ధిదారులం రహీం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమా నికి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లి లభ్దిదారులకు భారం కాకూడదనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకమే కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ అని తెలియజేశారు. తరోజు ఎంతోమంది నిరుపేదలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందు తున్నారని, పేదింటి పెండ్లికి బీఆర్ఎస్ ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పద్మా వెంకట్ రెడ్డి, అమృత, ఎమ్మార్వో లలిత, అధికా రాము, తెరాస్ నిమ్మంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి కాలేరు పాలాభిషేకం

గోల్కొండ, మే 2(యదార్థవాది) ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా రాష్ట్రాన్ని స్తంగా ఉన్న పారిశుధ్య కార్మికులకు వేతనాలను పెంచిన సీఎం కేసీఆర్ కు కృత జ్ఞతలు తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో గోల్కొండలోని లంకలో జరిగిన కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని కేసీఆర్ చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మేడే సందర్భంగా పారిశుధ్య కార్మికులకు రూ.వెయ్య చొప్పున వేతనం పెంచుతూ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం శుభ పరిణామమని తెలిపారు. వేతనంరరికి అండగా నిలిచే కేసీఆర్ లాంటి నాయకుడు ఉండడం పారిశుధ్య కార్మికుల అదృష్టంగా ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య క్షేమం కోసం, పరిసరాల శుభ్రత కోసం అనుక్షణం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం సముచిత స్థానం కలిపిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకటనలకే పరిమితమైన తడిసిన ధాన్యం కొనుగోళ్ళు

తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్

గంభీరావుపేట మే 2 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావు పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులో చర్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించి తడిసిన ధాన్యాన్ని, మొలకెత్తిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఎమ్మార్వో కు మినకి పత్రంఅందచ్చారు.అనంతరం చరవాణి ద్వారా జిల్లా సంయుక్త కలెక్టర్ కు నివేదించిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హామీద్ మాట్లాడుతూ గడచిన పక్షం రోజులుగా వడుతున్న వరగంద్ర వానకు అదే విధంగా వర్షానికి తెల్లిన్న పంటలకు ముఖ్యంగా వరి ధాన్యానికి ఎప్పుడు లేని విధంగా తీవ్ర నష్టం జరిగిందని, వడగండ్ల వాన వలన వరి ధాన్యం చేలలోనే రాలిందని, నష్టపోయిన రైతులకు పంట నష్టం లెక్కించాలని, తీవ్ర పర్యావరణ వలన కోతలు పూర్తయిన ధాన్యం, తడవడం, మొలకెత్తడం జరిగిందని, హామీద్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ప్రెస్మీట్లు అందరూ తడిసిన ధాన్యాన్ని మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, ప్రకటనలు చేస్తున్న అని కేవలం మాటలకే పరిమితమైందని,రేతులలో ఎక్కడ కనిపించడం లేదని, దుయ్యబట్టారు. గంభీరావుపేట మండలంలోని ముస్లిం నగర్ గ్రామంలో ప్రారంభిక వ్యవసాయ సహకార సంఘం గంభీరావుపేట వారు నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అక్కడి రైతులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని తెలుసుకొని, తడిసిన ధాన్యాన్ని మొలకెత్తిన ధాన్యాన్ని వెంట తీసుకొని పట్టి ఎమ్మార్వో కి చూపించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో వరవాణితో జిల్లా సంయుక్త కలెక్టర్ భీమ్ నాయక్ కి ఎమ్మార్వో, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హామీద్, శ్లేక్షన్సాయిలో ఉన్న పరిస్థితులను వివరించడం జరిగింది. ఒకవేళ రైతుల నుంచి తడిసిన ధాన్యాన్ని అనేవిధంగా మొలకెత్తిన ధాన్యాన్ని కొనని యెడల రైతులందరిని కలుపుకొని కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు పాపా గారి రాజా గౌడ్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మేడ ఛాన్స్ ఓబుగంటి నరసింహులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవులోయ చర్యుళ్ళు ఏవ పోయిన ప్రభాకర్ పిలర్ గౌడ్ శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ నాయకులు గంగ స్వామి మైనారిటీ నాయకులు మొహమ్మద్ యాదుల్లా తదిత రులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు మూడు జతల యూనిఫామ్

తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

చంద్రగిరి మే 2 (యదార్థవాది) చంద్రగిరి నియోజక వర్గంలోని పాకాల,చంద్ర గిరి,తిరుపతి రూరల్,ఎర్రావారిపాళ్యం,పిన్నకొట్టిగిల్లు,రామచంద్రాపురం మండ లాలలోని రెండువేల ఆదువందల మంది ఆటో కార్మికులకు మూడు జతల యూనిఫామ్ బట్టలు చంద్రగిరి ట్రెయినింగ్ సీసి ఎమ్మెల్యే అభ్యర్థి,తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మంగళవారం ఎమినిక్ సీసి మండలం,స్థానిక నాయకుల అధ్వర్యంలో మే డే సందర్భంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ నాన్న చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎన్నికైనప్పటి నుండి నియోజక వర్గంలోని అని మండలాలలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు వచ్చిన నేనున్నానని వారి ముందుకు వెళ్లి భరోసా కల్పిస్తున్నారని చెప్పారు.అదేవిధంగా కరోనా కష్టకా లంలో ప్రజలకు అండగా ఉంటూ వారికి కావాల్సిన పండ్లు, కూరగా యలు,మెడిసిన్, శానిటైజర్,మాస్కులు,పంచగలకు బట్టలు,స్నీట్లు పంపిణీ,మస్తింలకు రంజాన్ తోఫా పంచుతూ ప్రజలకు చేరువుగా ఉండి వారి మనసులోకి చొచ్చుకుని పోయిన ఏకైక వ్యక్తి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు.వీటితోపాటు ప్రతి మండలలలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అబివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. అని తెలిపారు. చంద్రగిరిలోని రెండువేల ఐదు వందల మంది ఆటో కార్మికులకు మే డే పురస్కరించుకొని ఒక్కొక్కరికి మూడు జతల యూనిఫారం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.పాకాల పంచలంలో ఆటో,పారిశుద్ధ్య కార్మికులకు రెండువందల నల్లి మందికి యూనిఫామ్ బట్టలు పంపిణీ చేశారని అన్నారు.అదేవిధంగా నంతలలో పేద ప్రజలకు,రై తులకు,చాపాకుట్టకులకు,మాలీలకు ఉచిత లోజనాల పంపిణీ కార్యక్రమం చేప ట్టామని అన్నారు.మన ఎమ్మెల్యే తన సంపాదనలో రెండు శాతం చంద్రగిరి నియోజవర్గ ప్రజల అభివృద్ధి కోసమే పినియోగిస్తున్నారని తెలిపారు.చం ద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆలో కార్మికులకు యూనిఫామ్ బట్టలు ఒక్కొక్కరికి మూడు జతలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని ఆటో డ్రైవర్ కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపిసిఆర్ సీపీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు, అభిమానులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ఐకెపి కేంద్రాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

పెద్దపల్లి మే 2 (యదార్థవాది) నియోజకవర్గంలోమండలంలోని మేడిపల్లి, బొంపల్లి గ్రామాల్లో ఐకేసీ కేంద్రాలను సందర్శించిన, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టీసీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు గత కొద్ది రోజులుగా కురిసిన వడగండ్ల వర్షానికి పెద్దపల్లి మండలం లోని మేడిపల్లి, బొంపల్లి గ్రామాల్లో ఐకేసీ కేంద్రాలను సందర్శించి, స్థానిక ఎమ్మెల్యే రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వం నుండి నష్ట పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేసిన చింతకుంట విజయర మణ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు 6 నెలలు కష్టపడి పండించిన పంట అమ్ముకానికి ఐకేసీ కేంద్రాలలో వరి ధాన్యాన్ని పోయగా కొద్ది రోజులుగా కురిసిన వర్షానికి వడ్లు మొత్తం తడిలి రంగు మారి, మొలకలు రావడం జరిగింది అని అన్నారు. ఈ తడిసిన ధాన్యాని ఒక్క గింజ తరుగు లేకుండా రంగుమారిన, మొలకలు వచ్చిన, మట్టిమయిన పూర్తిగా ప్రభుత్వమే భారత తీసుకొని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాలలో పడ్డ తరుగుదల పేరు చెప్పి ఒక బస్తా 42.43 కిలోల చొప్పున తూకం చేయడం మోసపూరితం అని అన్నారు. అసలు న్యాయంగా ఒక బస్తాకి 40.750 కిలోల తూకం చేసి రైతులకు చెందవే రోజు ఇవ్వాలని అన్నారు. అలాగే పంట నష్టపోయిన రైతులను చెంతనే అదుకొని పంట నష్టపరిహారాన్ని తుచా తప్పకుండా అందించాలని డిమాండ్ చేశారు. ఈ స్థానిక ఎమ్మెల్యే రైతుల బాగోగులు చూడటంలా, రైతుల కష్టాలను ఇబ్బందులను పట్టించుకోకుండా పప్పం గడుపుతున్నాడు అని మండిపడ్డారు. ఐకెపి పాక్స్ కేంద్రాలు కేవలం ప్రారంభ దశలో ఉన్నాయి కానీ చాలా గ్రామాల్లో ఐకేసీ కేంద్రాలలో కొనుగోలు జాపం జరుగుతోందని రైతులు చెప్పినారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసేంతవరకు, నష్ట పోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందించే వరకు రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి, రైతుల కోసం పోరాడతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలగాని శ్రీనివాస్, గుర్రాల రవి అరె సంతోష్ గన్నామనేని తిరుపతి రావు, రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ లో ఈద్ మిలాప్

కేసీఆర్ దూర దృష్టతో ముస్లింల సమగ్ర అభివృద్ధి
రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ
ఈద్ మిలాప్ లో పాల్గొన్న ఎమ్మెల్యే భేతి మాజీ మేయర్ బొంతు

ఉప్పల్ మే 2 (యదార్థవాది) రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దొరవ, దూరదృష్టితోనే ముస్లిం సమగ్ర అభివృద్ధి సాధ్యమైందని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. సోమవారం రాత్రి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ అధ్వర్యంలో ఉప్పల్ సర్కిల్ పరిధిలోని సుమారు మూడు వేల మంది ముస్లింలకు, మసీద్ కమిటీ నాయకులు, ఇమామ్లకు ఉప్పల్ మేకల భారతి గార్డెన్ లో ఇఫ్తార్ విందు మిలాప్ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకా లను ముస్లింలు సద్వినియోగం చేసుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాల న్నారు. బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో హిందూ, ముస్లింల అభి వృద్ధికి సీఎం కేసీఆర్ సమప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కుడు మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, గీత, మాజీ కార్పొరేటర్లు అంజయ్య, గంధం శ్రీనివాస్, నరసింహ సాగనంద్ మేకల అనంత రెడ్డి, ఉద్యమకారులు నందికొండ శ్రీనివాస్ రెడ్డి రేగళ్ల సతీష్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఖుద్దూస్ బీటీస్, భాజా మొయినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శుల దీక్షకు కేకే మద్దతు

ముస్తాబాద్ మే 2 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చర్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించి తడిసిన ధాన్యాన్ని, మొలకెత్తిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఎమ్మార్వో కు మినకి పత్రంఅందచ్చారు.అనంతరం చరవాణి ద్వారా జిల్లా సంయుక్త కలెక్టర్ కు నివేదించిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హామీద్ మాట్లాడుతూ గడచిన పక్షం రోజులుగా వడుతున్న వరగంద్ర వానకు అదే విధంగా వర్షానికి తెల్లిన్న పంటలకు ముఖ్యంగా వరి ధాన్యానికి ఎప్పుడు లేని విధంగా తీవ్ర నష్టం జరిగిందని, వడగండ్ల వాన వలన వరి ధాన్యం చేలలోనే రాలిందని, నష్టపోయిన రైతులకు పంట నష్టం లెక్కించాలని, తీవ్ర పర్యావరణ వలన కోతలు పూర్తయిన ధాన్యం, తడవడం, మొలకెత్తడం జరిగిందని, హామీద్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ప్రెస్మీట్లు అందరూ తడిసిన ధాన్యాన్ని మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, ప్రకటనలు చేస్తున్న అని కేవలం మాటలకే పరిమితమైందని,రేతులలో ఎక్కడ కనిపించడం లేదని, దుయ్యబట్టారు. గంభీరావుపేట మండలంలోని ముస్లిం నగర్ గ్రామంలో ప్రారంభిక వ్యవసాయ సహకార సంఘం గంభీరావుపేట వారు నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అక్కడి రైతులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని తెలుసుకొని, తడిసిన ధాన్యాన్ని మొలకెత్తిన ధాన్యాన్ని వెంట తీసుకొని పట్టి ఎమ్మార్వో కి చూపించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో వరవాణితో జిల్లా సంయుక్త కలెక్టర్ భీమ్ నాయక్ కి ఎమ్మార్వో, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హామీద్, శ్లేక్షన్సాయిలో ఉన్న పరిస్థితులను వివరించడం జరిగింది. ఒకవేళ రైతుల నుంచి తడిసిన ధాన్యాన్ని అనేవిధంగా మొలకెత్తిన ధాన్యాన్ని కొనని యెడల రైతులందరిని కలుపుకొని కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు పాపా గారి రాజా గౌడ్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మేడ ఛాన్స్ ఓబుగంటి నరసింహులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవులోయ చర్యుళ్ళు ఏవ పోయిన ప్రభాకర్ పిలర్ గౌడ్ శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ నాయకులు గంగ స్వామి మైనారిటీ నాయకులు మొహమ్మద్ యాదుల్లా తదిత రులు పాల్గొన్నారు.

టౌన్ ప్లానింగ్ అధికారిగా సురేష్

ఉప్పల్ మే 2 (యదార్థవాది) గ్రేటర్ హైదరాబాద్ ఉప్పల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ మౌనక బదిలీ అయ్యారు. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న అమె ఎంటామాగార్ సర్కిల్ కు బదిలీ అయ్యారు. సూపరైజర్ మౌనక స్థానంలో పాత నగర్ మున్సిపాలిటీలో ఏ ఏ ఎస్ గా పనిచేస్తున్న కే సురేష్ కుమార్ ఉప్పల్ కు బదిలీ అయ్యారు. మంగళవారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరిం చారు. మౌనక ఉప్పల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో ముందుం టారు. రాబోయే ఒత్తిళ్లకు తలొగ్గకుండా తన పని తాను చేసుకుంటూ అధికారుల మెప్పు పొందింది.

పారిశుద్ధ్య కార్మికులకు దూసరి సాయం

గోల్కొండ మే 2(యదార్థవాది) గోల్కొండ డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జొహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు చలువ గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జొహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులు ఎంతో కష్టపడి పని చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా కార్మికులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేని అమె కొనియా డారు. పారిశి ఏంత స్థాయం చేసా తక్కువేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

హన్మకొండ ఫస్ట్ 2 (యదార్థవాది) చిలుకా నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గండి మహిపాలరెడ్డి ఆధ్వర్యంలో చిలుకా నగర్ చౌరస్తాలోని స్వామి వివేకానంద విగ్రహం వరిలిలో డ్రైనేజీ సమస్య ను పరిష్కరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంక టేశ్వర రెడ్డి, అరటికాయల భాస్కర్ ముదిరాజ్, మేములు సంతోష్ రెడ్డి,అబిల్ బాల్ రెడ్డి, కాలనీవాసులు వెంకట్ రెడ్డి బాబు రెడ్డి, రవీష్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోచారం వాసి నిరడి రవికుమార్ కు దళితరత్న అవార్డు

ఎడపల్లి, మే 2 (యదార్థవాది): ఎడపల్లి మండలములోని పోచారం గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు నిరడి రవికుమార్ కు దళితరత్న అవార్డు దక్కింది. నిజామాబాద్ నగర మేయర్ నీతు కిరణ్ చేతుల మీదుగా నిరడి రవికుమార్ దళితరత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మరింత బాధ్యతతో దళితుల అభివృద్ధి కృషి చేయాలని వారు తెలిపారు. నేడు పోచారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దళితరత్న అవార్డు అందుకున్న నిరడి రవికుమార్ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కట్ట లక్ష్మయ్య, కట్ట సంతోష్, కొల విజయ్,కాశరవి, చిన్న లక్ష్మయ్య, తాడెం అబ్బయ్య,భూమయ్య,నర్సింగ్, చిన్న గంగారాం, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 31 వరకు సాయిబాబా ఆలయంలో అన్నదానం కార్యక్రమం.

ఎడపల్లి, మే 2 (యదార్థవాది): ఎడపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో నెల రోజులపాటు ఉచిత అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్వర శర్మ తెలిపారు. సాయిబాబా అన్నదాన సత్రంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి సంవత్సరం మే నెలలో నెలరోజుల పాటు నిర్వహిస్తామన్నారు.ఆకలితో అలమటించే పేదవారికి, వృద్ధుల కు ఈనెల 31 వరకు అన్నదాన కార్యక్రమం నిరంతరాయంగా భక్తులకు అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి నష్టపోయిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలి

భాజపా రాష్ట్ర సీనియర్ నాయకులు శ్యాంసుందర్ వరయోగి..

ఎడపల్లి, మే 2 (యదార్థవాది): ఈరోజు రైతుల పరిస్థితి ఆందోళన కరంగా ఉంది.అరుగలం కష్టపడి పండించిన పంట, అకాల వర్షాల వల్ల పొలాలు కోయలేని పరిస్థితి. కోసిన పోలలు, ఇండ్ల పెట్టలేని పరిస్థితులలో ఉన్న రైతులను పట్టించుకోని పాలకులు, అధికారులు, ఏండబెట్టిన వడ్లకు 17 మ్యాచర్ ను ఇ రోజు 15మ్యాచర్ ఉంటేనే కొంటాం అంటున్న అండగా ఉండాల్సిన జాయింట్ కలెక్టరే ఇలా అనడం శోచనీయంగా మారింది. రైతులకు అండగా లేని ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ శ్యాంసుందర్ వరయోగి అన్నారు. ఈ కార్యక్రమంలోలో బీజేపీ మండల అధ్యక్షులు మోపాల కమలాకర్ రెడ్డి. సీనియర్ నాయకులు ఉప్పు సురేష్, మండల ఉపాధ్యక్షులు గెంటే శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బండ కృష, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చిన్నరెడ్డి, సూర కిరణ్, గుండ శ్రీనివాస్, పాల్ట శ్రీనివాస్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

ఐదో రోజుకు చేరిన సమ్మె..

ఎడపల్లి, మే 2 (యదార్థవాది): ఎడపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు జి పిఎస్ పంచాయతీ సెక్రెటరీల సమ్మె ఐదో వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం గంగాధర్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సెక్రెటరీ రాజేశ్వర్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాలు ప్రొబేషనరీ కాలం పూర్తయి రెగ్యులరైజేషన్ పై ఎలాంటి ప్రకటన రానందున, రాష్ట్ర జే సిఎఫ్ల ఆదేశాల మేరకు సమ్మె నిర్వహిస్తున్నామని, అలాగే నాలుగు సంవత్సరాలు కాలాన్ని పూర్తి చేసుకున్న వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీలు రాజేశ్వర్, రామ్ రెడ్డి గంగాధర్, సాయికుమార్ యాదవ్,స్వర్ణలత,పద్మావతి,పాల్గొన్నారు.. ఈ సమ్మెకు పలువురు సంఘీభావం తెలియజేశారు.

రైతులు అధైర్య పడొద్దు

కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ అనుపమ

కాల్వ శ్రీరాంపూర్, మే 2 (యదార్థవాది) రైతులకు ధైర్యం చెప్పిన తాసిల్దార్ అనుపమ. కాల్వ శ్రీరాంపూర్ వరి రైతులు అకాలవర్షాలకు అధైర్యపడవద్దు మీకండగా ఉంటామని తాసిల్దార్ అనుపమ రైతులకు ధైర్యాన్ని నింపారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తారుపల్లి మంగపేట, పెగడపల్లి ఆసన్నపల్లి, మడిపల్లి అంకంపల్లి,మడిపల్లి కాలనీ, కాల్వ శ్రీరాంపూర్, తదితర గ్రామాల్లో గల వరి ధాన్యాలను కొనుగోలు కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలపై అధికారులకు నివేదిక సమర్పించినట్లు పేర్కొన్నారు. తాసిల్దార్ వెంట ఆర్ఐ వైశాలి. ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ అధికారికి వినతి పత్రం

ఆర్మూర్, మే 02 (యదార్థవాది): భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రైతు గోస పట్టణి రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీన వైఖరికి నిరసనగా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి వ్యవసాయ మార్కెట్ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నరసింహారెడ్డి, ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు యామాద్రి భాస్కర్ మాట్లాడుతూ ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమించకుండా కాలయాపన చేస్తున్న ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కారణంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం లేకపోవడం వలన వడ్ల కొనుగోలులో జాప్యం జరిగి రైతులు నష్టపోవడం జరుగుతున్నదని, గత 15 రోజుల నుంచి రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తూ అకాల వర్షానికి వడ్లన్నీ తడిసి నీళ్లపాలై నష్టపోతుంటే ఈ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తూ ఇతర రాష్ట్రాల్లో తిరుగుతూ "అప్ కీ బార్ కిసాన్ సర్కార్" అంటూ గంగిరెద్దుల వలె రాష్ట్రాలు తిరుగుతున్నారని. తెలంగాణ రైతులు వీరికి కనిపించట్లేదా?అని ఇక్కడి రైతుల కష్టాలు వీరికి అర్థం అవ్వట్లేదా? అని ప్రశ్నిస్తూ. ఈ ప్రభుత్వం పూర్తిగా రైతులకు వ్యతిరేకమని రైతులకు సైతం అర్థమైందని.

ఇకనైనా ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని వెంటనే నియమించి రైతులు పడుతున్నటువంటి కష్టాలను తీర్చాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను మోసం చేస్తున్నటువంటి తూకంధారులు తరుగు అని తడిసిన ధాన్యమని ఇలా అనేక రకాల గా రైతులకు ఇబ్బంది పెడుతూ 10 కిలోల వరకు తరుగు తీయడం జరుగుతున్నదని. జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ కొనుగోలు కేంద్రాల్లో ఇష్టారీతిన వ్యవహరించడం గర్హించదగ్గ విషయం. వడ్ల సంచులు లేకపోవడం, లారీలు సకాలంలో రాకపోవడం, టార్పాలిన్లు సకాలంలో ఇవ్వకపోవడం ఇవన్నీ ఇబ్బందులను వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం చూడాల్సింది కానీ పాలకవర్గం లేకపోవడం వలన ఎమ్మెల్యేనె సఫాయివాల నుంచి ఎమ్మెల్యే వరకు అన్ని తానై నడిపిస్తున్నటువంటి ఏకైక ఎమ్మెల్యే మున్సిపల్ పాలకవర్గంలో కూడా ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ గా పనిచేయడం చైర్మన్ గా కూడా తానే ఈ పని చేయడం ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో ఈ బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓడించి భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడం తద్యమని ఈ సందర్భంగా తెలియజేయడమైనది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు విజయానంద్, బిజెపి ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షులు పల్లె శ్రీనివాస్, మీసాల రాజేశ్వర్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొంతం మురళి, బిజెపి ఆర్మూర్ పట్టణ కార్యదర్శి పులి యుగంధర్, తోపారం పోశెట్టి, బీజేవైఎం ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉదయ్ గౌడ్, కిసాన్ మోర్చా ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు శేషగిరి లింగం, ఓబీసీ మోర్చా ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి మిర్యాల్కర్ కిరణ్, కార్యదర్శి బట్టు రాము, బిజెపి ఆర్మూర్ పట్టణ మత్స్య సెల్ కన్వీనర్ మార్వాడి పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు..

50 వేల ఆర్థిక సాయం ప్రభుత్వం అందించాలి.. కాంగ్రెస్ పార్టీ డిమాండ్

ఆర్మూర్, మే 02 (యదార్థవాది): ఈ రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కెప్టెన్ కరుణాకర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు(కేకే సి కార్మికులు,ఉద్యోగుల కాంగ్రెస్ ఆధ్వర్యంలో)అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించుట మరియు పండించిన వరి ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయుట గురించి. గ్రామాలలో ధాన్యం కల్లాలను సందర్శించి ఎడపల్లి ఎమ్మార్వో గారికి మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ,బోధన్ నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామాలతో పాటు ఎడపల్లి మండలంలోని 17 గ్రామాలలో ఐకేపీ సెంటర్ లు,రైతు కొనుగోలు కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేయకుండా, హమాలీలను,లారీలను ప్రభుత్వం మరియు అధికారులుముందస్తుగా ఏర్పాటు చేయకుండా ఉండడం వలన కష్టపడి పండించి చేతికొచ్చిన వరి పంట (ధాన్యం) అకాల వర్షాల వల్ల పాడైపోయి రైతులు నష్ట పోవలసి వస్తుంది. కాంగ్రెస్ పార్టీ(కేకే సి అసంఘటిత కార్మికులు ఉద్యోగుల కాంగ్రెస్)ఆధ్వర్యంలో నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారాన్ని చెల్లించాలని,గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని ఐకెపి సెంటర్లలో నిర్ణయించిన ధరకు కొనుగోలు చేసి నగదును రైతుల ఖాతాల్లో త్వరగా జమ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా గత సంవత్సర కాలంలో బోధన్ నియోజకవర్గంలో కొంతమంది మంది రైస్ మిల్లర్లు రైతుల దగ్గర కోన్న వడ్లను బీయంగా మార్చి ప్రభుత్వానికి ఇవ్వకుండా వేరే వాళ్ళకి అమ్ముకొని

ప్రభుత్వానికి నష్టం చేకూర్చడం జరిగినది. ఈ విధంగా కొన్ని రైస్ మిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టారని వార్తలు వస్తున్నాయి.కొంతమంది ప్రభుత్వ పెత్తం దారులు మేము నష్టపోయిన రైతు యొక్క తడిసిన ధాన్యాన్ని మేము కొంటాము అని అంటున్నారు తప్ప వాటికి ధరను నిర్ణయించడం లేదు. డబ్బులు ఎప్పుడు ఇస్తారో చెప్పడం లేదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి కేవలం పండించి రోడ్ల పైన ఉన్న ధాన్యాన్ని మాత్రమే పరిశీలించకుండా అకాల వర్షాలకు నష్టపోయిన వరి పొలాలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా వేసి రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రైతుల తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.భాస్కర్ రాజు కేకేసి చైర్మన్ నిజామాబాద్, బుద్ధ పోశెట్టి కేకేసి బోధన్ నియోజకవర్గ కోఆర్డినేటర్, మెగావత్ సరిదాస్ ఉపాధి హామీ పథకం బోధన్ నియోజవర్గ కోఆర్డినేటర్, కాజా ఫయాజుద్దీన్ నిజామాబాద్ కేకేసి స్ట్రీట్ వెండర్స్ చైర్మన్, సున్నపు ఒడ్డెన్న, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చిన వైసిపి

కొత్తపల్లిలో మీ భవిష్యత్ మా బాధ్యత కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ

గోకవరం, మే 2 (యదార్థవాది): గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో మీ భవిష్యత్తు మా బాధ్యత ఇంటింటికి జ్యోతుల నెహ్రూ ఏడవ రోజురాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ కరపత్రాలు పంపిణీ చేస్తూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చారని ప్రభుత్వం వైసీపీ అని ఆయన అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సూన్యం అని, గ్రామాల కలయక తోనే భారత దేశం ఏర్పడిందని, గ్రామ పంచాయితీ లకు రాజ్యాంగ పరంగా నిధులు ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్రానికి, కేంద్ర ప్రభుత్వానికి ఉందని అందులో భాగంగా మన రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులను పక్కకు మళ్లించి గ్రామీణ అభివృద్ధి ని నిర్వీర్యం చేసిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ సమయంలో పంచాయితీ రాజ్ వ్యవస్థలో అనేక అవార్డులను గెవడం జరిగిందని అటువంటిది ఈ ప్రభుత్వంలో ఒక్క అవార్డ్ ను గెలవలేక పోవటం రాష్ట్రానికి అవమానం అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 13 అవార్డులు వచ్చినవని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరచి మీ పరిపాలన పరిస్థితి ఏంటో తెలుసుకోవాలని నెహ్రూ అన్నారు. రాష్ట్రంలో

దళితులకు భద్రత లేకుండా పోయిందని ఈ ప్రభుత్వానికి రాజ్యాంగం పట్ల గౌరవం లేదు, రాజ్యాంగ వ్యవస్థ ల పట్ల అవగాహన లేదని అన్నారు. మళ్లీ గ్రామ స్వరాజ్యం రావాలంటే తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నన్ను గెలిపించండి ముఖ్యమంత్రిగా చంద్రబాబుని గెలిపించండని జ్యోతుల నెహ్రూ కోరారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండలం టిడిపి నాయకులు కొత్తపల్లి గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

30 సంవత్సరాలుగా..

సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వండి

శ్రీకాళహస్తి, మే 2 (యదార్థవాది): శ్రీకాళహస్తి రూరల్ మండలంలో మంగళవారం ఉండు వాగేడు రెవెన్యూలో ఉన్న 1/2 లో వాగెడు దళితులు 56 కుటుంబాల వారు 30 సంవత్సరాల సేవ చేసుకుంటున్న భూములను ప్రభుత్వం సర్వే చేసి హద్దులు చూపి భూ పంపిణీలో సాగు పట్టాలు మంజూరు చేయాలని మంగళవారం సచివాలయం వద్ద ఆందోళన చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం కార్యదర్శి మించల శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ వాగేడు రెవెన్యూలో సుమారు 98 ఎకరాలు భూమిని దళితులు 30 సంవత్సరాలు పైబడి సాగు చేస్తున్న ఈనాటికి అధికారులు దతులకు సాగుభూమి పంచడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. గత 30 సంవత్సరాలుగా అధికారులు పాలకులు మారుతున్న దళితుల రాత మారడం లేదని ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసిన ఆందోళన ధర్నాలు చేసిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి దళితులు ఆధీనంలో ఉన్నటువంటి 98 ఎకరాలు భూమిని సర్వే చేసి దళితులకు సాగు భూమి పట్టాలు మంజూరు చేయాలన్నారు. స్థానికంగా ఉన్నటువంటి దళితులు కు సాగు చేయడానికి

భూమి లేదు గాని స్థానికేతరులకు ఎకరాల భూములు ఎలా వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి మహేష్ విఆర్వో చంద్రశేఖర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రమణయ్య పెంచలమ్మ వెంకటమ్మ బలరామయ్య పెంచలయ్య తిరుపాలమ్మ లతమ్మ సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్లోనే మొలకెత్తుతున్న వడ్లు

బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష

సుల్తానాబాద్, మే 2 (యదార్థవాది) బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష మాట్లాడుతూ గత కొన్ని రోజుల కింద వడగళ్ల వర్షంతో మార్కెట్ యార్డులో పోసిన వడ్లును నెల రోజుల కింద అమ్మకానికి తీసుకువస్తే వడ్లను కూడా కొనలేని దీనమైన స్థితిలో ఈ ప్రభుత్వము ఉండడం అనేది చాలా సిగ్గుచేటు. మార్కెట్ యార్డ్ లో పోసిన వడ్లన్నీ మొలకెత్తి మళ్లీ నాటు వేసే విధంగా తయారయ్యాయని, కనీసం మార్కెట్ యార్డ్ ని సందర్శించడానికి అధికారులు కూడా రాలేని దీనమైన పరిస్థితిలో ప్రభుత్వం ఉందని, మార్కెట్ యార్డులో తూకం వేసిన వడ్లను రైస్ మిల్లర్లు తీసుకోకపోవడం చాలా దారుణమని, రైతే రాజన్న రాష్ట్రంలో రైతుల గోసా వినే నాధుడు లేడని,రైతులకు అండగా ప్రభుత్వ వ్యతిరేక

విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పేద ప్రజలు మరియు రైతుల పక్షాన బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేస్తూ ఇప్పటికైనా రైతుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి మార్చుకొని వారిని ఆదుకోవాలని అన్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి

హనుమాన్ మాల దీక్షా పరులతో కిక్కిరిసిపోయిన ఆలయం

చిగురుమామిడి, మే 2 (యదార్థవాది): కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా వెలుగొందుతున్నటువంటి,శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం మంగళవారం కాషాయమైపోయింది,పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని,ఏకాదశ మండల (11రోజులు) హనుమాన్ మాల దీక్ష పరులతో కిక్కిరిసిపోయింది.కోహెడ, సిద్దిపేట,అక్కన్నపేట, హుస్నాబాద్,ఎలుకతుర్తి, ముల్కనూర్,కొత్తపల్లి,జనగాం, భీమదేవరపల్లి వివిధ ప్రాతాల నుండి సుమారుగా 5వందల నుండి 600మంది శ్రీ హనుమాన్ మాల మాల దీక్ష పరుల గురూజీ హూమేష్ స్వామీజీ చేతుల మీదుగా హనుమాన్ మాల దీక్ష స్వీకరించారు.అనంతరం హనుమాన్ మాలా దీక్షాపరులకు అన్నదాన కార్యక్రమము శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారి తపోవన ఆశ్రమంలో నిర్వహించారు.నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి వస్తురూపమైన,ధన రూపేనా భక్తులు సహకరించాలని భక్తులు సహకరించాలని వారు కోరారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయానికి రోజురోజుకు భక్తులు తాకిడి ఎక్కువ కావడంతో అన్ని ఏర్పాట్లు చేశారు. నిత్య అన్నదాన భిక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు విజయవంతంగా నడుస్తున్నట్లు వారు తెలిపారు.

కానిస్టేబుల్ వేదశ్రీకి నివాళి

రామడుగు, మే 2 (యదార్థవాది): మల్యాల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ విధుల్లో భాగంగా మల్యాల మండల కేంద్రంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ వేదశ్రీ మరణించిన విషయం విధితమే. రామడుగు ఎస్సై అంజయ్య ఆధ్వర్యంలో రామడుగు పోలీస్ స్టేషన్ లో మంగళవారం వేదశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. డిపార్ట్మెంట్ సెల్యూట్ చేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వేదశ్రీ గతంలో రామడుగు పోలీస్ స్టేషన్ లో రెండు సంవత్సరాలు పనిచేసిన సమయంలో మంచి మనసున్న వ్యక్తి, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించటం జరిగిందని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై అనంత రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సంకేటి తిరుపతి రెడ్డి, పురాణం సంపత్, సభ్యులు నముళ్ళ రమేష్, రజాక్, ఇంద్రారెడ్డి, జిట్టవెని రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రారంభించిన జడ్పిటిసి

కరీంనగర్, మే 2 (యదార్థవాది): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని నాగులామల్యాల గ్రామంలో ఏర్పాటు చేయగా కొత్తపెల్లి మండల జడ్పీటీసీ పిట్టల కరుణ,కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాయిని ప్రసాద్ ఎంపీటీసీ కొమ్ము హేమలత ఉపసర్పంచ్ ఉల్లేందుల అనిల్,వార్డ్ సభ్యులు గోదాల నగేష్ ఎంపీడీఓ శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.